



దేవిదేవతలు

దేవి

పార్వతీ పరమేశ్వర కళ్యాణ వైభవం





సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020010001911

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఓమ్

శ్రీరామ శ్శరణం మమ

శ్రీ స్కాందాది సర్వశైవ పురాణ సంహితా

ని గ మా గ మ ప్ర తి పా ది త

శ్రీ పార్వతీ పరమేశ్వర కల్యాణ వైభవః



ఏతద్గ్రంథగ్రథనకర్తా :

ములుకుట్లోపనామక నరసింహావధానీ సోమయాజీ శర్మా

రామాయణ శాస్త్రీతి ప్రథితః

చిత్రకూటాశ్రమం, కృష్ణలంక,

విజయవాడ-2.

[వెల: రు 1-00

శ్రీరామ శ్శరణం మమ

శ్రీ స్కాందాది సర్వపురాణ సంహితా నిగమాగమ
ప్రతిపాదిత

శ్రీ పార్వతీ పరమేశ్వర కల్యాణ వైభవః

శ్రీ శివప్రసన్నాత్మక ప్రథమస్సర్గ ప్రారంభః

నానా పురాణ నిగమాగమ సారభూతౌ, నానా విధాత్మక
సుపుణ్యద నామరూపౌ। నానావ్రతక్రతు సుతపోధన సుప్ర
సన్నౌ, గౌరీశివౌ మమ సదా హృది సన్నిధత్తాం॥ 1

శివాశివౌ కారణ కార్యభావౌ, సూర్యాతపౌ వా చర
వస్తురూపౌ, । బ్రహ్మాత్మభావేన సదైక వేద్యౌ, జీవాత్మకౌ
తౌ ప్రణమామి నిత్యమ్॥ 2

దైవతాని కతి సంతిహిలోకే, మోక్షదస్తు సుతరాం నహి
తేషాం । ఏకఏవహి శివో భయద సా, శ్రీయతేహి నిత
రాం సతు దాతా॥ 3

నైమిశేఽనిమిషక్షేత్రే శౌనకాది మహామునీన్ ।
సూతో రామాయణం కాండషట్క ముక్త్వాఽబ్రవీదిదమ్॥ 4

శ్రీరామ శ్శరణం మమ

శ్రీ స్కాందాది సర్వశైవ పురాణ సంహితాగమ
ప్రతిపాదిత మగు
శ్రీ పార్వతీ పరమేశ్వర కల్యాణ వైభవము

శివప్రసన్నాత్మక ప్రథమ సర్గము

1 సర్వ పురాణేతిహాస నిగమాగమ సారభూతులును, అనేకవిధము లగు పుణ్య మొసగెడి నామరూపములు గలవారును, తపోధన సర్వక్రతు విధానములచే ప్రసన్నులగు సాక్షాత్పార్వతీ పరమేశ్వరులు ఎల్లప్పుడును నా హృదయమున నెడబాయక నివసింతురు గావుత !

2 అట్టి గౌరీశంకరులు కార్య కారణములవలె, ఆదిత్యాతపముల వలె, వస్తువాచకముల వలె బ్రహ్మాత్మభావమున నేకస్వరూపులు. వారే జీవాత్మ ప్రకృతిభావముచే చెప్పబడుదురు. అట్టి శివాశివులకు నిత్యము నమస్కారము గావింతును.

3 ఈ ప్రపంచమం దెందరు దేవతలు లేరు. వారిలో నొకరయినను మోక్ష మొసగువారు బొత్తిగా లేరు. సదాశివుడు మాత్రము యిహపరముల నొసగును కావున పరమేశ్వరుడే దాత యని శ్రుతి పల్కెను.

4 ఒకప్పుడు పాపరహితమును, దేవభూమి యగు నైమిశారణ్య మందు శౌనకాది మహర్షులకు సూతమహర్షి శ్రీ రామాయణమును షట్కాండలను వివరించి మరల వారితో నిట్లు పలికెను.

శివేనైవహి కైలాసే శృణ్వన్ రామాయణం ముహుః,
ఆస్తేద్యాపి మునిశ్రేష్ఠాః పార్వతీ సా పురా సతీ॥ 5

మునయః :- విదితం పూర్వమేవైత ద్దక్షస్య చరిత్రం సతీ,
తస్య పుత్రీతి సా శైల పుత్ర్యభూదితి సంగ్రహాత్॥ 6

కథం జాతా కథం సా తూచ్ఛివా ద్గ్రహణమాపసా,
కో వా కల్యాణసంధాతా తత్కల్యాణం వదస్వ నః॥ 7

యో నామరూపేచ శివో మహేశో, యా మంగళా సర్వ
శివాచ గౌరీ, తయోస్తు కల్యాణకథా ప్రసంగే త్వనంత
బ్రహ్మాండ శుభం భవేద్ధి॥ 8

శ్రీ సూత ఉవాచ -

శివాచ మామేవ సుతా భవేచ్చే, చ్ఛివోఽపి జామాతృ
విధా భవేద్ధి, తద్బ్రహ్మ తత్తేజస్వరూపకాత్త్వా, తస్యైవ
నాత్ ముక్తిమమేతి భావాత్॥

నగాధిరాజో హిమవాన్ సుతప్త్వా, వరంచ లబ్ధ్వా స్వసతీంచ
మేనా, మువాచ సా గర్భ మవాప్య రాత్రౌ, సుస్వప్న
వృత్తం హి ప్రసూయ దృష్టా॥ 9-10

5 ఓ మహర్షులారా ! ఈ విధమున నిరంతరమును కైలాసమందు పరమేశ్వరునిచే పార్వతీదేవి రామాయణమును వినుచుండును. ఇప్పుడును అట్టి రామాయణ ప్రవచన శ్రవణములు జరుగుచునే యున్నవి. కాని ఆమె పూర్వము దక్షపుత్రికయగు సతీదేవి - ప్రస్తుతము పార్వతీదేవి యనబడుచున్నది అని చెప్పెను.

6 అది విని మును లిట్లు ప్రశ్నించుచున్నారు :- దక్షుని చరితమును సతీదేవి యాతని కూతురుగ తపోమహిమచే పుట్టుటయు తుద కామెయే ప్రస్తుతము హిమవంతునికి పార్వతి యనుపేర కుమార్తెగా నవతరించెనని మాత్రమే సంగ్రహముగ వింటిమి. కాని -

7 ఆ జగజ్జనని పర్వతరాజున కెట్లు సంభవించెనో, ఆమెకు శివానుగ్రహ మెటుల కలిగెనో, విరక్తుడగు శివునకును, ఆమెకును కల్యాణము సంఘటింపజేసిన దెవరో ఆ కల్యాణ వృత్తాంతమంతయును మాకు మీ రనుగ్రహింపుడు. ఏలయన -

8 ఆ మహేశ్వరుడు నామరూపములచే శివుడు (మంగళప్రదుడు). మంగళస్వరూపమే శివా యను నామము గల పార్వతీదేవి. వారి కల్యాణప్రసంగముచే ననంత బ్రహ్మాండములకును శుభ మేర్పడును గావున చెప్పుడు.

9-10 సూతమహర్షి యిట్లు చెప్పుచున్నాడు :- ఆ నగాధిరాజగు హిమవంతుడు పరమేశ్వరి తనకు పుత్రిక అయినచో పరమేశ్వరుడు తనకు తప్పక అల్లుడగును గదా ! వా రుభయులును బ్రహ్మమును ఆయనతేజస్సు వలె నేకస్వరూపులు. కాన వారి సేవచే నాకు ముక్తి కలుగును. అను భావముచే గొప్పతప మాచరించి ప్రత్యక్షమయిన పరమేశ్వరిచే నా విధమున వరము గైకొని తన ప్రియభార్య యగు మేనక కది తెలియపరచెను. ఆమెయును వెంటనే గర్భము ధరించి నవమాసానంతర మొక రాత్రియందు స్వప్నమందువలె ప్రసవించి మేల్కాని తేజస్వియగు వా బాలను గాంచెను.

సులగ్నే తాదృగ్గ్రహయుక్త కాలే, స్వయం కుమారీవ
బభూవ గౌరీ, సా పార్వతీతి ప్రథితా ప్రవర్ధితా, పిత్రోః
స్వకాశే నృపలీలయా చ॥ 11

శివోఽపి దక్షస్య క్రతుం విదగ్ధ్వా, విరక్త ఆసీత్సతు దక్షి
ణాస్యః, మౌనేన వ్యాజేన శుకాదిమౌనీన్, బ్రహ్మాత్మ
భావం ప్రవదన్ యుతైవ॥

హిమశైలకూటే రజతాద్రిమధ్యే, మహావటస్యాథ ఉపా
శ్రితశ్చ. నందీ ద్వితీయోఽపి సమాధియుక్తో రరాజ లోక ప్రవి
బోధనార్థం॥ 12-13

సా పార్వతీ నారద చోదనాచ్చ పిత్రాజ్ఞయా యౌవన
భావయుక్తా, కైలాస మాగత్య సమాధియుక్తం, శివం
సమారాధ్య జగామ నిత్యం॥ 14

పునశ్చ సా స్వీయ సఖీ సమేతా- పిత్రాజ్ఞయారణ్య ముపేత్య
తీవ్రం, తప శ్చచారాశ్రమ ధర్మయుక్తా, నందీశ్వరాజ్ఞా
చ్ఛివ మర్చయన్దినం॥ 15

శివప్రసన్నార్థ మపర్ణభక్షా మూవేతి తాం బంధుజనాః
ప్రోచుః, తదా భవత్తారక దైత్యపీడా, లోకత్రయం
చాకులమాప సర్వం॥ 16

సర్వేశ్వరస్యైవ సుతా త్స్వకీయ మృత్యు ర్భవే దేవ న
చాన్యథేతి, పరప్రభావా త్సురమౌనిసంఘా, బ్రహ్మాణ
మాగత్య చ సర్వమూచుః॥ 17

11 మంచి నక్షత్రరాశీ గ్రహయోగ సమయమున నా విధముగ గౌరీ దేవి యవతరించి పార్వతి యను సుప్రసిద్ధనామమున రాజోచిత మర్యాదలతో తలిదండ్రుల సమీపమున లీలచే పెరుగుచుండెను.

12-13 అచ్చట పరమేశ్వరుడు - సతీ స్వస్వరూపప్రాప్తిని జెంద దక్షుని యజ్ఞధ్వంసము గావించి, విరక్తునివలె హిమశైల రజితాద్రిమధ్యమున గల వటవృక్షచ్ఛాయ యందు నందీశ్వరుడు మాత్రమే సేవింప నాసీనుడై యువకస్వరూపమున సనక శుక వామదేవాదులకు మౌనవ్యాఖ్యాన రూపమున తత్వజ్ఞాన ముపదేశించుచు బ్రహ్మజ్ఞానమును లోకప్రచార మొనరించుటకై సమాధినిష్ఠుడై యుండెను.

14 పార్వతీదేవియు వివాహోచిత వయోవతియై నారద ప్రేరణమున పిత్రాజ్ఞచే సమాధియుక్తుడగు పరమేశ్వరుని నిత్య మారాధించుచు పితృగృహ మేగుచుండెను.

15 శివుడు ప్రసన్నుడు కానందున నామె ఆ యరణ్యమున నొక ఆశ్రమమును కల్పించుకొని పిత్రాజ్ఞచే సఖులు సేవింప తీవ్రమయిన తప మాచరింపుచు ఆశ్రమధర్మముల పాటించుచు - నందీశ్వరాజ్ఞచే శివుని పూజించుచుండెను.

16 తుదకామె శివప్రసన్నార్థమై పర్ణములను భక్షింపమిచే "యపర్ణ" యనియును, బంధువు లందరును "ఉ-మా" యని తపము చాలింపుమను నర్థమున నామెను పిలుచుచుండిరి. ఆ సమయమున తారకాసురుని పీడచే లోకత్రయ మాకులము చెందుచుండెను.

17 ఆ తారకాసురుడు శివుని కుమారునిచే తప్ప తదితరులచేత తనకు మృత్యువు లేనట్లు వరము పడసినవాడు. అందువలన సర్వదేవర్షులును బ్రహ్మదేవుని సన్నిధి చేరి సర్వమును నివేదించిరి.

ఇంద్రాజ్ఞయా బ్రహ్మసమీప మాగా త్సతీ సమేత స్సతు
మన్మథోపి, వటస్య వృక్షం శివసన్నిధానం గత స్సధాతు
ర్వచన ప్రబోధాత్॥

వసంత ముఖ్యా స్తగణం ప్రగృహ్య, స్థాన తు రమ్యం ప్రవి
కల్ప్య మారః, గౌరీసమక్షం ప్రముమోచ బాణం శివో
పరి స్తేన ప్రబోధితశ్చ॥

నందీశవాక్యేన శివోఽపి జ్ఞాత్వా, మారం ప్రదగ్ధ్వాథ
శివాంచ దృష్ట్వా, గతోన్యదేశం సగణో మహేశో, గౌరీ
రతీం వీక్ష్య శివం వరం దదౌ॥

తతస్తు సా హైమవతీ శివార్థం, స్వీయాశ్రమే తీవ్రతప
శ్చచార, వటురూపేణ సమేత్య శర్వ స్తామాహ
తీవ్రస్య తపస్య కారణం॥ 18-19-20-21

సఖీముఖా త్తత్తు శివోఽపి శ్రుత్వా, ఉవాచ దేవీం ప్రహస
న్నయిస్త్వం, అమంగళాభ్యాసరత శ్శివోహి, త్వం మాం
స ఏవేతి వృణుష్వ కామం॥ 22

శ్రుత్వాహ గౌర్యాఽలికే బ్రహ్మబంధుం, బహి ర్మదీ
యాశ్రమత స్సరస్వ, శివస్తు స్వీయాత్మ స్వరూపతోస్యా
హ స్తం ప్రగృహ్యాహ క్షమస్వ దేవి॥

తవాద్య దాసోఽస్మి తపేన క్రీతో, మాం స్వీకురు త్య క్త
మనుగ్రహేన, యో మ త్స్వరూపం ప్రవివేత్తి ముక్తో,
విరూప ఇత్యేవ వదంతి పాపాః॥

18-19-20-21 అంత బ్రహ్మాదిదేశమున ఇంద్రుని యాజ్ఞచే రతిసమే
తుడై మన్మథుడు వచ్చి బ్రహ్మదేవుని యాజ్ఞను మీరలేక మహా
దేవుడు సమాధినిష్టయందున్న వటవృక్షము చేరి తన స్నేహితు
లగు వసంతాదుల వెంటనిడికొని ఆ వనమంతయును రమ్య మొన
రించి పార్వతీదేవి శివుని మెడలో హారము వైచు సమయమున
శివునిపై తన పంచబాణముల వైవ శివునకు సమాధిభంగమై
పార్వతిని చూచి నందీశ్వరునిచే సర్వమును తెలుసుకొని శంకరుడు
మారుని భస్మము గావించి అచ్చటినుండి వెళ్ళిపోయెను. అంత
రతీదేవి పార్వతీదేవిని ప్రార్థింప, ఆమె నా వివాహానంతరమున
నిన్ను రక్షించెదనని వరమొసగి తన యాశ్రమమున కేగి తప
మాచరించుచుండ పరమేశ్వరు డచ్చటికి వటుస్వరూపమున వచ్చి
పార్వతిని చూచి యామె తపఃకారణము నడిగెను. కాని ఆమె
తాను చెప్పక చెలికత్తెలరు చూపించెను.

22 అంత శివు డా చెలికత్తెలచే కారణమును తెలుసుకొని పార్వతీదేవి
తో ఓ సర్వమంగళా! సర్వాశుమంగళాభ్యాసరతు డా శివుడు గాన
నాతని వదలి నేనే ఆతడని భావించి నన్ను వరింపు మనెను.

23-24-25 పార్వతీదేవి అది విని చెలికత్తెలను జూచి - ఈ బ్రహ్మ
బంధుని మన యాశ్రమము వెలుపలికి నెట్టివైవుడన వారు
బంగారు వేత్రములతో యా వటుని సమీపమునకు వచ్చిరి.
వెంటనే ఆ బ్రహ్మచారి విష్ణ్వాది సపరివారముగ స్వస్వరూప
మును పార్వతీదేవికి జూపి ఆమెచేతిని పుచ్చుకొని - ఓ దేవీ!
పరుషవాక్యము పల్కినందుకు నన్ను క్షమింపుము. నేను నీ తపో
ధనముచే విక్రయింపబడిన నీ దాసుడను. నన్ను బహిష్కరింప

తథాపి తే మద్భజనే ప్యపాపా, రూపా ద్విరూపా ద్యహమేవ
వేద్యః, అహంహి సర్వం శివరాద్రిభావా, స్సత్యేన మాం
పశ్యతి యస్స ముక్తః॥ 23-24-25

తం సా ప్రపశ్య న్భువనైకసుందరం, బ్రహ్మేంద్ర విష్ణ్వాది
యుతం మహేశం, ప్రణమ్య దేవీ వరదం తమాహ, మాం
రాజధర్మేణ గృహాణ చేతి॥ 26

తథాస్త్వితి స్తత్ర తిరోదధే సా, శివాపి శైలేశ గృహం
జగామ, వరప్రదానంతు శివస్య శ్రుత్వా, తుష్టా స్సమస్తా
నగరాజపత్నాః॥ 27

ఇతి ప్రసిద్ధం శివసుప్రసన్నం, రామాత్తవాక్యే స్స ఉవాచ
భక్తః, ముల్కట్ల వంశీయ నృసింహనామా సచావధానీతిచ
పాకయాజీ॥ 28

ఇతి శ్రీ పార్వతీ పరమేశ్వర కల్యాణ వైభవే శివ
ప్రసన్నాత్మక ప్రథమస్సర్గః సమాప్తః.

కమము. ముక్తులయినవారికి మాత్రమే నా సర్వమంగళ స్వరూప దర్శన మగును, పాపులు అమంగళుడని నన్నందురు. అదియును నా కిష్టమే యగును. వా గట్లువినను నన్నే భావించినవా రగుదురు గాన వారి పాపములను సహితము నశింపజేసెదన. శివుడను రుద్రుడను నేనే యగుదునుగదా! కాని నా మదార్ధసుందర స్వరూపము ముక్తులకు మాత్రమే గోచరించును.

26 అంత నా పార్వతి భువనైక సుందరమూర్తి యగు నా శివుని, అతని పరివేష్టించియున్న బ్రహ్మేంద్ర విష్ణ్వాదులను గాంచి సంతోషించి నమస్కరించి యా శివునితో - ఓ దేవా! వ న్నను గ్రహింప దలచితివేని రాజమర్యాదలతో నన్ను పెండ్లాడుడని ప్రార్థించెను.

27 అది విని శివుడు అటులనే యగునగాక యని చెప్పి సపరివారముతో నంతర్ధాన మొందెను. పార్వతియును చెలులతో హిమవంతుని గృహమున కేగి సర్వమును తెలియజేయ రాజబంధువులతో హిమవంతుడు సంతోషించెను.

28 ఇటుల సుప్రసిద్ధమగు శివసాక్షాత్కార వైభవకథను శ్రీరామచంద్రు డనుగ్రహించిన వాక్యములతో ములుకుట్ల నరసింహావధాన్లి పాకయాజి ఖండకావ్యముగా రచించెను.

ఇట్లు శ్రీ పార్వతీ పరమేశ్వర కల్యాణవైభవమందు శివప్రసన్నాత్మకమను ప్రథమసర్గము ముగిసెను.

ద్వితీయ స్సర్గః - సప్తర్షి సందేశః

కైలాసమాగత్య శివోఽపి మౌనీన్, సస్మార జ్యోతిర్లసి
తాంశ్చ సప్త, సారుంధతీ కాస్తు సమాగతాస్తే, సర్వేశ్వరం
తం [illegible] శివం ప్రణేముః॥ 1

తాన్ రత్నరుద్రాక్ష విభూషితాంగాన్ జటా[illegible]
[illegible] పరిదీప్తాన్, సువర్ణ సద్వల్కల [illegible]జ్ఞ[illegible]తాన్,
[illegible]ష్ట్వా శి[illegible] స్సర్వ[illegible] చ భావ్యా। 2

శి[illegible] జయా పర్వత[illegible]జ కన్యకాం, వరీతు[illegible] మహౌషధి ప్రస్థ
మధ్యే, నగాధిరాజస్య గృహం హిమాలయో [illegible]మాగతా
బంధుసహస్రయుక్తం॥ 3

మహామునీన్ పర్వతరాజముఖ్యాః, ప్రపూజ్య సంస్తూయ సతీ
మరుంధతీం, మేరుర్మహేంద్రశ్చ సమందర[illegible] దక్ష రాజర్షి
రూపాస్త సతీసమేతాః॥

తే స్థావరా మానుషవేషభూషా విద్యాగృహ[illegible] మ సుతాది
యుక్తాః, తస్యౌషధీప్రస్థ పురాంతరస్థా న్యేతా[illegible]సనస్థాన్ విన
యేన ప్రాహుః॥ 4-5

ద్వితీయసర్గము ఆరంభము

సప్తర్షి సందేశము

శ్రీ సూతమహర్షి శౌనకాదులకు ఇట్లు చెప్పుచున్నాడు.

1 ఆ విధమున శంకరుడు కైలాసమునకు వచ్చి వివాహ నిశ్చయార్థమై జ్యోతిస్స్వరూపులయిన అరుంధతీసహిత సప్తర్షులను స్మరింపనరుంధతీసమేతులై వారు కైలాసమున కరుదెంచి శివునకు ప్రణమిల్లిరి.

2 వారును శివునిభావ మెరిగినవా రగుటచే రాజోచితవేషమున స్వర్ణరత్న రుద్రాక్షమాలికలను, ముడివైచిన గడ్డములను, జడలను, బంగారుజరీ వల్కలములను, స్వర్ణయజ్ఞోపవీతములను ధరించి వచ్చినవారిని జూచి శివుడు జరుగవలసిన దంతయును జెప్పెను.

3 వారును శివాజ్ఞచే పర్వతరాజకన్యను శివార్థమై నిశ్చయించుటకు హిమాలయమున గల ఓషధీప్రస్థ పట్టణమధ్య మున్న హిమవంతుని బంధుజన సమృద్ధమగు సౌధమును బ్రవేశించిరి.

4-5 అచ్చట గల పర్వతరాజ ముఖ్యబంధువులగు మేరు మహేంద్రాదు లా మహర్షులను, అరుంధతీదేవినీ - ఆప్తబంధు సమేతులై వారి నర్హ మగు విధానమున పూజించిరి. వారును పేరుకు స్థావరములగు పర్వతనామరూపములు కలవారయినను సమయము వచ్చినప్పుడు మానుషరాజవేష భూషాభాషణములతో గృహారామ సతీసుతాదులతో నుందురు. అట్టి పర్వతరాజులచే నా మహర్షులు పూజింపబడి దారుబెత్తములచే నిర్మించబడిన ఆసనములందు కూర్చుండిరి. ఆ మహామునులకు పర్వతరాజులు నమస్కరించి వినయముగ నీ విధమున ప్రశ్నించిరి.

(పర్వతాః) కేయూయం (మునయః) పరమేశ్వరస్య సచివా
న్నష్ట్ర యోరుంధతీ, (పర్వ)భాగ్యం కిం మనసేప్సితం (ము)
తపసుతాదేయా శివాయాదరాత్, (పర్వ) భద్రం భోః పర
మేశ్వరస్య విభవం యద్యస్తి తత్కథ్యతాం (మున) లోకం
సర్వ మపీశ్వరస్య విభవం కిం బ్రూమ హే పర్వతాః॥ 6

(పర్వతా) తథాపి తస్యైవ సువేషభూష. స్థానాధిపత్యాదిషు
సంశయం నః, (మున) సర్వం శివం తస్యతు పృచ్ఛతాం త
ద్యథాతథం బ్రూమ న సంశయం భోః॥ 7

(పర్వ) స్మశానవాసీతి వదంతి కేచిత్, కిమర్థమత్రైవ బభా
మహేశః, (మున) బ్రహ్మేంద్ర విష్ణ్వాద సమస్తలోకాన్
భస్మీ చకార ప్రళయే శివోఽపి॥

6 పర్వతరాజులు :- అయ్యా తమ రెవరయినది తెలుసుకొనవచ్చునా?

మునులు:- మేము పరమేశ్వరుని సచివులము, సప్తర్షులనువారము. ఆ సాధ్వి యరుంధతీదేవి,

పర్వత:- మహాభాగ్యము. తమ శుభసంకల్ప మేదై ఉండవచ్చును?

మునులు :- మీలో హిమవత్పుత్రికను సదాశివునకు భార్యనుగా ఆదరముచే విప్పవలయునని వరించుటకై వచ్చితిమి.

పర్వత :- శుభమగుగాక ! అటులయినచో మా కా పరమేశ్వరుని ఆస్తిపాస్తుల వైభవ మెంత గలదో దాని ననుగ్రహింపుడు.

మునులు :- ఈ కనీ వినీ ఊహింపబడు అనేకకోటి బ్రహ్మాండము లన్నియును ఈశ్వరుని వైభవమగు ఐశ్వర్యమే యగును. కావున మేమింతయని యెట్లు చెప్పగలము.

7 పర్వత :- మీ రనినయటులే యగుగాక. అందు శివుని వేషభూషాస్థానాధిపత్యాదులందు మాత్రమే మాకు కొంత సందేహము కలదు.

మునులు :- శివునికి సంబంధించిన దంతయును మంగళమే యగును, అయినను మీకు గల సందేహముల ప్రశ్నింపుడు. దానికి ఉన్నదున్నట్లుగా తగిన సమాధానమొసంగెదము.

అనగా పర్వతరాజులు వరుసగా నొకరొకరు ఈ క్రింది విధమున ప్రశ్నింపసాగిరి.

8-9 పర్వత :- మాలో కొందరు పామరులు శివుడు స్మశానవాసుడని యందురు. మీరు చెప్పినంత ఘనుడయిన మహేశ్వరుడు అక్కడ నివసించుట కేమి కారణమో యని మా సందేహము.

తస్మిన్ స్మశానే శివఏవ శిష్యతే తదేవ దేవస్య స్మశాన వాసం, మహాచ్ఛ్మశానం కిల వారణాసీ, న కేవలం మానవ దాహ్యభూమిః॥ 8_9

(ప్వా) చితిస్థ భస్మే త్యశుభం న శౌచం, కథం స్వదేహే ప్రవిలేపితం సః, (మున) సర్వం హి భస్మాణు విధం కృతం త, త్పునశ్చ సృష్టుంకిల బీజభూతం, దధార దేహే సచితోత్థ భస్మ. నో చేదనసే కాండ భవం కుతోఽగాత్॥

బృందాసతీదేవి చితౌహి విష్ణుర్గతన్ శివాద్ధ్రతసుబీజజాతం, తరా తులస్యాంకిల వర్తతే సద్భిర్హ్మదిభిస్తేన సుపూజ్యతే తత్।

తస్మాత్మలమృద్భస్మ విలేపనేన, పాద్మే పురాణే కిల ముక్తి రుక్తా, తస్మాచ్చితావాసిన ఏవ దేవా, చితస్థభస్మైవ విలేప నార్హాః॥ 10-11_12

మునులు :- ఆ శ్మశాన మనునది మన మెరిగిన రుద్రభూమి కాదు, ప్రళయకాలమం దా శివుడు రుద్రుడై బ్రహ్మేంద్ర విష్ణ్వాది సమస్తలోకములను భస్మము చేయును. దానినే మహా స్మశాన మందురు, అచ్చట శివు డొకడు మాత్రమే నిలిచి యుండును. కావున నాతనిని స్మశానవాసి యని యందురు. మీకు తెలిసిన కాశి యను క్షేత్రము. సహితము మహా స్మశానమే కదా. కావున నదే శివునకు ప్రళయకాలనిలయము యగును. అంతమాత్రమే కాని మనుష్యులను తగుల వేయుచోటు మాత్రమే కాదు.

10-11-12 పర్వత :- చితియందు గల భస్మము అశుభము. మడికి పనికిరానిది గదా. అట్టి చితాభస్మమును తన దేహమంతయు శివుడు ధరించునందురు. దాని కేమి కారణమన -

మహర్షు లిట్లనిరి ;- అది మనకు తెలిసిన స్మశానము కాదని యిదివరకే చెప్పితిమి, ఆ చితిభస్మమందు సర్వలోకములను అణువుల రూపమున కలవు. దానికే భస్మ యని పేరు, అట్టి యణువులను మరల సృష్టికాలమువరకును బీజములవలె దాచుటకు వేరుచోటు లేనందున శివుడు తన దేహమందే ధరించెను, అవి లేనిచో మరల సృష్టి యగుటకు మూలము లేదు గదా ! దానికే చితా భస్మలేపన మందురు. ఎట్లయినను నది చితిభస్మమే కదా యని యందురా ? వినుడు. అది ధరింపనివా రెవరు ? విష్ణ్వాదు లందురా ? అదియును పొరబాటే. బృందాదేవిచితి యందు పడి విష్ణుదేవుడు పొర్లాడుచుండ శివుడు సతీదేవిచే బీజముల పంపెను. అవి యా స్మశానమందు చల్లగా తులసీ వృక్షము లయ్యెను. బ్రహ్మాది దేవత లందరును ఆ వృక్షమందున గల విష్ణును పూజించి తన్మూలమృద్భస్మమును ధరింతురు. ఇటుల చేసిన ముక్తియని పద్మపురాణమున కలదు. గావున చితాభస్మమే సర్వులకును విలేపనార్హ మయ్యెను

మహాస్మశానే నటనం కిమర్థం ధకాం నినాదేనతు కిం ప్రయోజనం, (మున) విశ్వం హి సృష్టం కిల విశ్వనాథ, స్వదేహబీజాను విసర్జనార్థం॥

నాట్యం కృతం వ్యాకరణార్థ మస్య, ఢకాచ సర్వం నిజ శక్తి రూపం, తయోః ప్రభావా దఖిలాండకోటి బ్రహ్మాండ సృష్టి స్సమభూ త్పునశ్చ॥ 13-14

(పర్వ) దిగంబర శ్శంభు రితి ప్రసిద్ధిః, కుతోఽభవ త్తద్వ దతాం శివస్య, (మున) దిగేవ తస్యాంబరభూత ఆసీ చ్ఛివస్య తస్మిన్ ప్రళయే న చాన్యః, 15

(పర్వ) కపాలమాలాఽశుభ శల్యకారణం, కిమర్థ మస్యేతి వదంతి మామకాః, ధాతుర్లయే విష్ణు రహం తథైవ, విష్ణో ర్లయే శంభు రహః ప్రవర్తతే॥

లయేఽపి తద్బ్రహ్మకపాలవేదం ధర్మాఖ్య మేవాస్థి హాకే శ్చ తౌ సః, కంఠేతు తద్బ్రహ్మకపాలమాలాం, కరేతు కంకాళ ముపేంద్రశల్యాన్॥

13-14 పర్వత :- అట్టి స్మశానమున నితరు లెవ్వరును లేరుగదా! నిర్జన ప్రదేశమున శివుడు నర్తనము చేయు టెందులకు ? ఢక్కా వినాదముచే ప్రయోజన మేమి ? దాని నెవరు చూచి సంతోషింతురు ?

మునులు:- ఆ తాండవ మనునది సృష్టికాలమున బ్రహ్మాండములను సర్వలోకములను మరల సృష్టించుటకవియు. ఢక్కా వినాదము వ్యాకరణ మూలార్థమవియు నీ సర్వమును పరాశక్తిని ఆధారము చేసికొని - ఆమె సాక్షియై చూచుచుండ నాట్యమాడి ఆ భస్మాణువుల రాల్చుటకై ఆచరించిన లీలావిశేషము మాత్రమే. అటుల నాట్యమాడనిచో అకర్తయగు తానే సృష్టికి కారణుడు కావలసివచ్చును. అందువలన నటు లాచరింప అట్టి రాలిన భస్మాణు బీజములచే అఖిలాండకోటి బ్రహ్మాండములను మరల జనించెను. దీనికే శివతాండవ మని పేరు. అచ్చట నున్నవారంద రాతని అవయవములే కాని ఇతరులుకారు.

15 పర్వత :- మరి యాతనికి దిగంబరుడను ప్రసిద్ధి ఏల కలిగెనన-

మునులు :- ఆ సమయమున దిక్కులే శివునకు అంబరప్రాయములుగ నుండుటవలన నా పరమేశ్వరున కట్టి నామ ముచితమే యగును. ఇతరులకు కాదు.

16-17-18 పర్వత:- మావారు కొందరు శివుడు కపాలమాలను ధరించునని యును, శల్యములు చేతనుంచుకొనునని విందుము. అది యేలయని యడుగుచున్నారు. చెప్పుడనగా -

మునులు సమాధానము చెప్పుచున్నారు :- ఇది మహాగోప్యము. అయినను వినుడు అనేక పర్యాయము లీ సృష్టి నశించినచో బ్రహ్మ కొక దినము. అట్టి బ్రహ్మ లనేకులు చెల్లినగాని విష్ణుదేవున కొక దినము కాదు. ఒక్కొక్క బ్రహ్మాండమునకు ఒక్కొక్క బ్రహ్మయు విష్ణువును కావలయును. రుద్రునకు ప్రళయమే లేదు. కావున మరల సృజించుటకై బీజములగు వేద

తతశ్చ రుద్రైః ప్రళయేతు సృష్టా, పున స్స్వపార్శ్వాచ్చ
ప్రసృజ్య శేషాజః, హరేశ్చ శంఖం దివిజాయుధాని, తత్
పాంచజన్యం మునిశల్యజాతం॥ 16-17-18

(శర్వ) భూతాధిప శ్శంకర ఏవ నాన్యః, కిం నీచసేవ్యం పర
మేశ్వరస్య, (మున) పృథగ్విధభూతా స్సచరాచరాశ్చ,
తస్యాధిపత్యేన చరంతి లోకాః॥

శేషాంతు ముఖ్యో హరిరేవ సాక్షాత్, (ఏకో విష్ణు ర్మహ
ద్భూత మిత్యుక్త్యా) పృథక్పృథః కోట్యఖిలాండ భూతాః,
భూతాధిప శ్శంకర ఏవ నాన్య, స్స ఏవ సృష్టాచ లయేచ
కర్తా॥ 19-20

(శర్వ) వ్యాఘ్రచర్మ సుదుకూలధారణం, వ్యాళకృత్తి
వసనం పరిధానం, క్రూరసర్ప విషభూషణానితు, కిం వరంహి
పరమేశ్వరస్యతు॥ 21

రూపమగు బ్రహ్మకపాలములను శివుడు తన మెడలో మాలగను విష్ణుదేవుని ధర్మరూపశల్యములను కంకాళమను పేరిట హస్తమందున ధరించి రక్షించి యుంచుకొని మరల సృష్టికాలమందు తన దేహోభయ పార్శ్వములచే వారల శివుడు సృజించుచుండును. అట్టి బ్రహ్మ విష్ణు బీజములే కపాల కంకాళములు. మరల నెట్టులయిన నవి శల్యములే గదా యని యందురా ? వినుడు. శల్యముల ధరింపనివారెవరు : సాక్షాద్విష్ణుదేవుని చేతనున్న శంఖము పంచజనుని కంఠశల్యము, దేవతల ఆయుధము లన్నియును దధీచి శల్యములే యగునుగదా. దీని కేమి చెప్పెదరు ? కావున నవి దివ్యములు. వాటికి దోషము లేదు.

19–20 పర్వత :– శంకరుడు భూతాధిపతి యని పిలుతురు గదా. అట్టి మహానుభావున కా నీచసేవ యేల ? మహాత్ములు లేరా ? యన మునులు బదులు పలుకుచున్నారు. భూతములన పిశాచములు మాత్రమే కావు. పృథ్వ్యాది సర్వ చరాచరము లన్నిటికినీ భూతములనియే పేరు. అవన్నియును శివుని యాధిపత్యముననే ప్రకాశించును. అందు ముఖ్యుడు శ్రీమహావిష్ణుదేవుడు. (ఏకో విష్ణుం మహద్భూత) మని కలదు గదా. మిగిలిన వన్నియు సామాన్య భూతములే యగును. కావున సర్వభూతాధిపతి శంకరు డొకడు మాత్రమే. ఆయనవలననే సృష్టిస్థితిలయములు వాటి కేర్పడును.

21 పర్వత :– ఇవన్నియు బాగుగనే ఉన్నవి. కాని శంకరుడు పులిచర్మమును ధరించి పచ్చి గజచర్మమును పైన వేసుకొనునని యును, క్రూర విషసర్పముల ధరించునని యు నందురే. దానికి కారణ మేమై యుండునో చెప్పుడు అవి అందమయినవని, శ్రేష్ఠయినవని యా శివుడు వాటినే ధరించునా–

(మున) దారుకావన మునీంద్రై స్తత్రహో, వ్యాళ వ్యాఘ్రై
వసనే సజీవితే, ఆదిశేష సహితాష్ట పన్నగై, ర్భూషితో
మణిసువర్ణ గంధైః॥

తేషు ఏక అఖిలాండధారకో, దుగ్ధసింధు వాహివాహక
స్స్వయం, తాదృశా న్యఖిలలోక ధారకాన్, ధారయత్యఖిల
వాహక శ్శివః॥

దంశతీతి భయతో న ధార్యతే, వ్యాళతశ్చ బత సుందరం
నహి, సర్వరూప మతఏవ హి లోకా, స్స్వర్ణరత్న సువి
భూష తత్పరాః॥ 22-23-24

పృథ్వ్యాదికా హ్యష్టవిధా హ్యవిద్యా,విమాత్మికా స్త త్ప్రకృ
తీ శ్శివస్తు, దధార దేహేతు విచేతనార్థం, విమస్వరూపా
ప్యమృతాశ్చ భూషాః॥ 25

(పర్వ) వాహనాని కతి సంతి న లోకే, వృద్ధపంగుః వృషభః
కిమతస్య, (మున) ధర్మఏవ వృషభ స్సనాతనః, కాలత
స్సతు పంగురివేతి హి॥ 26

22-25 మునులు :- పూర్వము దారుకావనమందు గల మహర్షులు తమ తపోగర్వముచే శివుని జయింపవలయునని వారి తపమంతయును వ్యాఘ్రమువలెను ఏనుగువలెను కల్పించి శివునికడకు పంపిరి. తపోమయుడగు నా శివుడు వాటి పయిచర్మములు మాత్రమా యాకారముతో నుండెను గాని లోన తపమే గావున వాటి నా విధమున ధరించి వారిని నిస్తేజస్కులగావించెను. ఆయనధరించిన సర్పములును కప్పలనుతిను పాములుకావు. ఆదిశేషుడు మొదలగు అష్టమహాసర్పములు. మణిసువర్ణ వర్ణములు. సుగంధమయములు. వాటిచే శివుడు భూషింపబడెను. వాటిలో నొక సర్పము క్షీరవారిధి యందు మహావిష్ణుదేవుని ధరించుచున్నది. అట్టి యఖిలాండకోటులను ధరించు వాటిని ధరింపగలవాడు శివు డొకడే గాని తదితరులు కారు. లోకమందయినను సర్పములు కరచునను భయముతో వాటిని స్పృశింపరు గాని అంతకుమించిన చక్కదన మే వస్తువునకును లేదుగదా. కావుననే మనవారు బంగారముచే నాగరములను, ఉంగరములను వాటి స్వరూపమున ధరించుచున్నారు. ఆ సర్పధారణ రహస్య మేమందురా ? వినుడు. అవ్యక్తాది పృథివ్యంతాష్టవిధావిద్యా ప్రకృతులే యగును. అవి మోక్ష ప్రతిబంధ కారణములగుటచే విషప్రాయములు. అవి శివుని దేహమం దమృతప్రాయములై యుండుటయే గాక నాయా ప్రదేశములకు తగిన భూషణప్రాయములుగా నున్నవి. అవి యచేతనము లయినను శివుని శరీరస్పర్శచే చేతనము లయ్యెను. కావున వాటిని శివుడు ధరించెనని అర్థము.

26 పర్వత :- లోకమం దనేకవాహనములుండ సదాశివుడా కుంటి ముసలిఎద్దును మాత్రమే వాహనముగ నేల స్వీకరించెనన-

చంద్రచూడ ఇతి కథ్యతే కథం, పుష్పగంధ విముఖః
కిముదేవః, (ముచ్) ఓషధీశ ఘనచంద్ర గంధవ, న్నాస్తి
శీత మిశ్రేషు న ప్రభా॥ 27

శ్రుణుత పర్వతరాజ మహేంద్రా! ఈశ్వరస్యతు వస్త్ర
విభూషణే, జీవయుక్త మితరేషు తన్నహి, తేన జీవతి కిలా
ఉఖిల లోకాః॥ 28

(పర్వ) విరూపనేత్రత్రయ ధారణేతు, కిం కారణం సూర్య
శశాంక వహ్నీన్, (మున) బ్రహ్మైవ సూర్యో హరిరేవ
చంద్రో, రుద్రోగ్ని రేవస్య త్రినేత్రభావాః॥

సృష్టించ రక్షార్థ మశేషలోక, నాశార్థ మస్యైవ త్రిణేత్ర
భూతాః, నాన్యేషు తస్మా చ్ఛివయేవ సాక్షా, త్రిమూర్తి
రూపః పృథగేతరాశ్చ॥ 29-30

(పర్వ) భిక్షాటనం స్వీయ గృహేపి తస్య దారిద్ర్య వేషశ్చ
కుతో హరశ్చ (మున)స్వీయేతరాణాం సుకృతం ప్రగృహ్ణన్
భిక్షా స్వరూపేణ దదాతి ముక్తి॥ 31

మునులు :- ఆ వృషభము ధర్మదేవత. అది సనాతన మగుటచే ముసలిదియు నగును. యుగప్రభావమున త్రేత ద్వాపర కలియుగ ములయందు మాత్ర మొక్కొక్క పాదము కుంటిదగును. ఇది శ్రీ రాము డవతరించిన త్రేతాయుగము కదా ! అట్టి ధర్మమును సదాశివుడు ఎడబాయని వాహనముగ జేసికొనెను.

27_28 పర్వత :- పరమేశ్వరుడు చంద్రుని తన శిరమున ధరించు నందురు. అది యేల ? పుష్ప గంధ భూషణ ధారణమం దిష్టము లేకనా మరేమి ? యన -

మునులు : పుష్పములు ఓషధీశభవములు. సర్వోషధీశు డగు చంద్రునకు గల ప్రకాశ సుగంధ శీతలత్వములు వాటికి లేవుగాన గాన - యని పలికి - ఓ పర్వతేశులారా ! ఒక ముఖ్యవిశేష మును వినుడు ఈశ్వరుడు సర్వజ్ఞుడు. ఆ మూర్తి ధరించిన వస్త్ర భూషణాదు లన్నియును సజీవములే యగును. ఇతరుల కెవ్వరికినీ అట్టివి లేవు. ఆయనసంబంధము కలవి కావున ఈ యఖిలాండ కోటిబ్రహ్మాండము లన్నియును చేతనములవలె ప్రకాశించు చున్నవి. ఇదియే శివుని భూషావిశేషము.

29_30 పర్వత :- శివుడు వికారముగ ముఖమందు మూడు నేత్రములు ధరించునందురు గదా! దానికి కారణమేమి ? యన -

మునులు :- అందు సూర్యనేత్రమే బ్రహ్మ. చంద్రనేత్రమే శ్రీ మహావిష్ణువు. అగ్నినేత్రమే రుద్రుడు. వారు ముువ్వురును ఈశ్వ రునకు సృష్టిస్థితినాశము లొనరించు నేత్రప్రాయులు. కావుననే సాక్షాత్పరశివుడు సృష్టిస్థితినాశ కారకుడు. ఇతరుల కా యధికా రము లేదు. గాన తదితరుల కట్టి మూడు నేత్రములును ఉండవు. కావుననే సదాశివుడు త్రిమూర్తిస్వరూపు డగును.

31 పర్వత :- శివుడు తుదకు తన యింట తన భార్యచే సహితము భిక్షము స్వీకరించునట గదా ! అతని కా దారిద్ర్యవేషవృత్తు లేల ? యనిన మునులు వారి కిటుల చెప్పుచున్నారు.

దరిద్రవేషోఽపి దదాతి సంప, చ్ఛ్మశానసద్మాపి స విశ్వనాథః,
కాలరుద్రోఽపి శివస్స్వరూప,శ్శివస్స్వరూపాది న వేత్తి
మూఢః॥ 32

(పర్వ) శివస్య నిర్మాల్య పరిగ్రహంతు. న కామయంతిస్మ
కిమత్ర కారణం, (ముని) శివస్య నిర్మాల్య మహా ప్రమహ్యా
స్సర్వే న లోకేతు వినాతదీయైః॥ 33

(పర్వ) ఇత్థంప్రసిద్ధం శివవైభవం హి, కుతోఽచ్యతే నాస్తి
పురాణశాస్త్రే, (ముని) తదేవ మాహాత్మ్యం దశభిః పురాణై
శ్శివస్య విష్ణోశ్చ చతుష్టయేన॥

ద్వయోశ్చ బ్రహ్మ భువనేశ్వరీచ, తథేతరే తద్వితయే
ప్రసిద్ధాః, తథాపి తద్రూప విమర్శనార్హా, స్సర్వేపి లోకే న
వినా తదీయైః॥

దృష్ట్వా కిలోమా పరిపృచ్ఛతాం తాం, శివస్వరూ
పాదిక మత్ర సాక్ష్యం, (హిమవాన్) ఉక్తం హి సా లోక
విడంబనార్థం, పృచ్ఛామ కన్యాం పరివృణీధ్వ మార్యాః॥

మునులు :- తన కితరు లయినవా రందరి పుణ్యమును భిక్షాటన ముచే శివు డార్జించి తుదకు వారి పాపముల పోద్రోలి ముక్తి నొసగును. అదియే శివుని భిక్షాటనము.

32 ఇతరులకు తన యైశ్వర్య మొసగువా డాతడే యగును. తాను స్మశాన నివాసియైనను విశ్వనాథుడును, ప్రళయక ర యగు రుద్రు డయినను భక్తజనులకు మంగళప్రదాత యతడే యగుననుట నిశ్చయము. శివుని యథార్థరూపమును మూఢులు తెలుసుకొన లేరు.

33 పర్వత :- లోకమం దెవ్వరును శివ నిర్మాల్యమును స్వీకరింపరు. దానికి కారణ మేమై యుండును అన -

మునులు :- శివనిర్మాల్య మా శివభాగవతాంతర్య భక్తులు తప్ప తదితరులు స్వీకరించుట కనర్హులు. కావున నది గయావటపత్రము వంటిది. పనికిరాదనుట తప్పు.

34-37 ఇట్లు సుప్రసిద్ధమయిన శివవైభవ మెచ్చట చెప్పబడినది? మేము చూచిన పురాణములలో నెచ్చటను కనబడలేదు, శాస్త్రము లయం దసలే లేదు. అన -

మునులు :- ఇట్లు మాటలాడుటకే మూఢత్వమని పేరు. అష్టాదశ పురాణములలో (10) పదిచే నీశ్వరుడును (4) నాలుగుచే, విష్ణు దేవుడును 2 చే భువనేశ్వరియు, సూర్యగణపతులు 2చే చెప్పబడిరి. ఇట్లయినను శివభక్తి లేనివారికి అసలా శివపురాణాదులు విమర్శనా ర్హములే కావు. విమర్శింపబూనినను శివేతరభాషల కవి గోచ రింపవు. అని చెప్పి మునులు ఓ హిమవద్భూమిపాలా ! ఇంత యేల ? సాక్షాత్పరమేశ్వరదివ్యస్వరూపమును నీ పుత్రిక యగు పార్వతీదేవి చూచెనుగదా ఆమె నడిగి తెలుసుకొనుడు. మీ సందేహ నివారణమున కామెయే సాక్షి కాగలదనిన - ఆదరమున హిమవత్ప్ర తుడు మహర్షులతో నిట్లనుచున్నాడు.

(శ్రీసూతః) ఇత్యుక్త్వా హిమవా న్మేనాం ప్రీత్యా ముఖ
మవైక్షత; కన్యాదానేతు భార్యాయా భావో గ్రాహ్యః
ప్రధానతః॥ 34 35, 36, 37

తచ్ఛ్రుత్వారుంధతీ మేనా మువాచ మృదులస్వరా,
లోకేష్వేవం విధే కార్యే స్త్రీణా మేవ ప్రగల్భతా॥

స్వయ మభ్యంగనం కృత్వా పార్వతీ తదనంతరం,
వృణీమ ఇతి తత్కృత్వా భూష యిత్వాంబరై స్సుమైః॥

అంక మారోప్య తాం కన్యాం లజ్జమానా మరుంధతీ
వసిష్ఠాదిమునీ నాహ వృణీధ్వం సంశయం నచేత్॥

తచ్ఛ్రుత్వా మునయ స్సర్వే ప్రోచు స్తే పర్వతాధిపాన్,
నిర్దోషస్య శివస్యాఽపి కౌతుకేనాపి దూషితాః॥

వయంతు కన్యా విషయే పృచ్ఛామ స్సంశయాన్ తథా,
కథం వృణీమ మాహేశీం పుంభావాది గతాం భవాం॥

38- 42

అయ్యా ! మీరు చెప్పినదంతయును సత్యమే యగును. ఆమెయు నిటులే మాకు చెప్పినది. మావారయినను సామాన్యముగ నుండు లోకాచార మనుసరించి ప్రశ్నించిరి గాని వేరుభావమున కాదు. మీ శంకరునికి భార్యార్థమై మా పార్వతిని వరింపవచ్చును. అని చెప్పి మేనకాదేవి ముఖమును చూచెను. ఏల యన కన్యాదాన మందు ఎంతవారి కయినను ముఖ్యముగ భార్యాభావము గ్రహింప వలసినదీ గావున,

38_42 సూతః _ ఆ మాటలను విని అరుంధతీదేవి మృదు మధుర స్వరముతో మేనకాదేవిని చూచి భావగర్భితముగ నిట్లనెను.

కన్యావరణమున కింతమాత్రమే చాలదు సాధారణముగ నీ విషయ మునకు పురుషులు పనికిరారు. స్త్రీలకు మాత్రమే అర్హము కావున నేను పార్వతీదేవికి స్వయముగ అభ్యంగన మాచరించి అలంక రించి పిదప వరింపవచ్చునని చెప్పినగాని ఈ కార్యము పూర్తి కాజాలదు. నే నందులకే గదా వచ్చుట - యని బంధుసుమంగలీ నివహముతో నా పార్వతీదేవికి అభ్యంగన వస్త్రాద్యలంకారము గావించి సిగ్గుపడుచున్న పార్వతీదేవిని తన యంకమందు గూరు చుండజేసికొని _ మహర్షులారా ! మీరీ కన్యను శివార్థమై వరింప వచ్చును. సంశయములున్న వారి నడిగి తెలుసుకొను డనెను.

అది విని మహర్షులు పర్వతరాజులతో సంతోషముతో నిటుల పలికిరి :_ ఓ హిమవన్మహారాజా ! ఏ విధమయిన లోపమునులేని పరశివుని కౌతుకార్థముగా నయినను మీ రనేకవిధముల శంకించి దూషించి మాచే సమాధానము చెప్పబడి తుదకు తృప్తి చెందితిరి. ఇక మేమును ఆ విధముననే మీ కన్యకను శంకించి ప్రశ్నించె దము. మీరు దానికి సమాధానము చెప్పుడు. మీ కన్యయందు కన్యా భావమే లేదు. కూడని పుంభావములును గలవు. ఆత డభవుడు. ఈమె శివ. కావున మే మెటుల ఈ కన్యను శివార్థము వరింప గలము ! ఆ భావము లేవందురా ? వినుడు.

(మున) శ్యామలాం వింధ్యసదనాం రక్తదంతాంచ భ్రామరీ
కూష్మాండాంచ సహస్రాక్షీం శతాక్షీం భీమరూపిణీం॥

దుర్గాం శాకంభరీం కాళీం కపాలాభరణాం భయాం,
మధుకైటభసంహార్త్రీం శుంభదైత్యవినాశినీం॥

మహామాయాం మహామారీం మహాశక్తిం క్షుధాం తృషాం,
నిద్రాం నిశాచరీం చైకవీరాం ఘోరాం దిగంబరాం॥

సింహశార్దూలతురగాం స్వతంత్రాం జగదాత్మకాం,
యుష్మత్కన్యాం వదంత్యత్థం త్రిలోకేషుచ సజ్జనాః॥

ఏతేషు చాభిధానేషు కుత్ర కన్యాత్వ ముచ్యతాం,
కథంశివార్థం వృణుయాం సాంప్రతం ముగ్రరూపిణీం॥ 43-47

వైరూప్యం సాపరాధ్యం వదంత్యత్రతు పండితాః,
సామాన్యం చై[illegible]పి సా[illegible] కన్యాత్వం సుతరాంనహి॥
48

(శ్రీ సూతః) తచ్ఛ్రుత్వా పర్వతశ్రేష్ఠో హిమవా నబ్రవీ
దిదం. సర్వజ్ఞాః పండితా యూయం సామాన్యమాదృశా
స్మృతాః॥ 49

43-47 1. ఈమెవర్ణము నలుపు. 2. వింధ్యపర్వతవాసిని. 3. రక్తముతో తడిసిన దంతములు గలది. 4. భ్రామరి, 5. చండముండాదులను వధించిన చాముండి, 6. సహస్రాక్షి, . శతాక్షి, 8 భయంకరమూర్తి, 9. దుర్గాసురుని సంహారించిన దుర్గా, 10, శాకంభరీ 11. కాళికాదేవి, 12, కపాలాభరణ, 13. భయమని ఈమెకు పేరు. 14. మధుకైటభులను సంహరించెను. 15. శుంభ నిశుంభులం జంపెను. 16. మహామాయ, 17. మహామారి, 18. మహాశక్తి. 19. ఆకలి యని ఈమెకు పేరు. 20. దాహము. 21. నిద్ర, 22. రాత్రులందు సంచరించెడిది, 23. జగదేకవీర. 24. ఘోర రూపిణి, 25. దిగంబరి, 26. సింహము శార్దూలము మొదలయిన క్రూరజంతువుల నారోహించెడిది, 27. స్వతంత్రి, 28. జగత్తు ఈమెస్వరూపము. ఇంతవరకు చాలును. ఈ విశేషములు శివుని పామరులు నిందించినటులగాక మూడులోకముల యందుగల మహా పాదుకాంత దీక్షితపండిత సజ్జనులును సత్యముగా నిరూపించి పల్కెదరు. ఈ విధమగు నామభావాదులలో కన్యాత్వము యెంత వెదకినను యేమాత్రమయిన కలదా ? మీరే చెప్పుడు. ఇట్టి మీ కన్యను సర్వోత్తముడయిన శివునకు భార్యనుగ నెటుల వరింప గలము? ప్రస్తుతము మాత్రము చూచుటకు యేమీ తెలియని ముగ్ధ భావముననున్నను తెలిసినవారము మేము పొరపడెదమా? చెప్పుడు.

48 మా పరశివుడు పామరులకు నిరూపముగనే కనుపడును. స్వభావముచే సర్వసుందరుడు. మీ కన్యమ మేమన్నటులే వంతుల సహిత మందురు గదా !

49 (శ్రీ సూతుడు) ఆ మహర్షుల మాటలను విని హిమవంతుడ వారితో నిటుల పలికెను. అయ్యా ! మహానుభావులారా ! మీర సర్వజ్ఞులు, పండితులు. మేము సామాన్య రాజన్యులము, మీక మేము సమాధానము చెప్పగలమా ? అయినను మాకు తెలిసినంత వరకును చెప్పుచున్నాము. ఆలకింపుడు.

ఏతత్సర్వం పురాణేషు తద్విద్భిశ్చ వయం శ్రుతాః,
త త్సమాధాన మత్రైన పురాణేష్వేవ పశ్యతాం॥ 50

అస్మత్సుతా కోమలరాజకన్యా, బాలాఽబలా శంకర
సమ్మతాహి, అపర్ణనామ్నా ప్రథితా మునీంద్రాః, పూర్వా
వతారోక్త మశేషమన్యత్॥

ఏతేఽ కిం సప్తమహామునీంద్రాః, న్నారుంధతీ కా స్విదివా
శ్శివస్య, త్రిలోక సౌందర్యయుతాం తు మత్సుతాం, ప్రత్య
క్షతః పశ్యథ సంవృణీధ్వం॥ 51-52

(శ్రీ సూతః) ఇత్యుక్తే పర్వతే తేతు సారుంధత్యా మహ
ర్షయః, మిథః పరస్పరం పశ్యన్పర్వతానూచిరే హసన్॥ 53

(మునయః) శివో వరో తస్య ప్రియైవ కన్యా, భవాన్హి
దాతాచ వయం ప్రసిద్ధాః కులం పవిత్రం హరిరేవ బంధుః,
పితా త్వయం కశ్యప ఏవ సాక్షాత్॥ 54

విశ్వంహి పార్వతీ సాక్షా ద్విశ్వనాథో మహేశ్వరః,
అనంత గుణపూర్ణౌ తౌ కుతో యూయం వయం ప్రభో॥ 55

తథా పితౌ విశ్వసుమంగళార్థం, లీలా వివాహం ప్రచరంతి
ద్వైతం, ఏకోఽపి సన్నద్వయ బ్రహ్మసాక్షా, త్తత్సేవయా
త్వంచ వయం కృతార్థాః॥ 56

50 మీరు చెప్పిన విశేషము లన్నియును మా బాలకు పూర్వావతార కృత్యములని పురాణములందు గలదని మీబోటివారు చెప్పగా మేమును వింటిమి. కాని వాటికి సమాధాన మా పురాణములందే విమర్శించి మీరే తెలుసుకొనుడు. ఇక మాకు తెలిసినదేమందురా ? దయచేసి వినుడు.

51_52 హిమవంతుడు :- నా గారాబుకూతురగు పార్వతి కోమలమగు రాజకుమారి. ఏమియు తెలియని బాలిక. తెలివితక్కువగలదై నను శంకరుని గూర్చి అపర్ణ యను నామము వహించి తప మాచరించి శివునిచే విన్ను భార్యగా స్వీకరింతునని వరము వడసినది. మీరు చెప్పిన వన్నియును మాకు తెలియని ఆమె పూర్వావతార కృత్యములై యుండును. త్రిలోకసుందరి యగు మా పార్వతిని మీరు ప్రత్యక్షమున చూడుడు. శివునకు భార్యార్థమై వరింపు డనెను.

53 సూతుడు చెప్పుచున్నాడు :- ఓ శౌనకాది మహర్షులారా ! వినుడు. ఆ సప్తర్షులు నరుంధతియును ఆ పల్కు లాలకించి పరస్పరము భావగర్భితముగ చూచుకొని విశ్చయించుకొని నవ్వుచు హిమవంతుడు మొదలగు పర్వతేశులతో నిట్లనిరి.

54_56 ముని:- సాక్షాద్వరుడు మంగళస్వరూపుడు. ఆయనచే పార్వతీదేవి ఇదివరకే వరింపబడినది. మీరు కన్యాదానము చేయుటకు సిద్ధముగా నున్న కన్యాదాతలు. మా సంగతి అందరకును తెలిసినదే కదా ! మీ కులమా ? పవిత్రమయినది. సాక్షా న్మహావిష్ణుమూర్తి మీకు బంధుప్రాయుడై యున్నాడు. మాలో నొకరగు కశ్యపుడే మీ తండ్రి. అంతమాత్రమేకాక ఈ ప్రపంచమే పార్వతీదేవి ఈ విశ్వమున కా శివుడే నథుడౌటచే విశ్వనాథుడు. వా రుభయులు ననంత సద్గుణసంపూర్ణులు. ఈ సంబంధ మౌననుటకు, కాదనుటకు మన మెంతటివారము. యథార్థ న వా రుభయులును, ఏకస్వరూపమే

(శ్రీ సూతః) ఇత్యుక్త్వా పర్వతా స్త్వీత్య సారుంధత్యా మహర్షయః. వృణీమ ఇతి తే ప్రోచు ర్విశ్వకల్యాణహేతవే॥ 57

వైవాహికసులగ్నం హి పృష్టవా న్హిమాద్రిరాట్,
ఫాల్గునే పూర్ణిమాచేతి జ్ఞాత్వా సర్వే ముదం యయుః॥ 58

హిమవాం స్తాంశ్చ సప్తర్షీ నరుంధత్యా సహాత్మవాన్,
మేనకా సహిత స్తుష్టః పూజయామాస సాదరం॥ 59

తేషు గత్వాతు మునయో స్స్వర్గం సంశ్రుత్య శంకరం,
సేవా భాగ్యం ప్రదత్తే న్నో విద్యమానార్హకోటిషు॥

వయం కృతార్థా ఇత్యుక్త్వా నమస్కృత్యచ శంకరం,
ఆకాశమార్గా త్తే సర్వే జగ్ము ర్నక్షత్రమండలం॥ 60-61

మాడభూష్యన్వయో ద్య నారసింహావధానినా.
కృతః సప్తర్షి సందేశం రామచంద్రస్య ప్రేరణాత్॥ 62

ఇతి శ్రీపార్వతీపరమేశ్వర కల్యాణవైభవే సప్తర్షి
సందేశో నామ ద్వితీయ స్సర్గః.

అయినను విశ్వమంగళార్థమై ఇటుల రెండు రూపములు ధరించి లోకకల్యాణ మొనగూర్తురు. అట్టి సాక్షా దద్వయావ్యయ పరమాత్మ సేవ కొంతవర కొనర్చి మీరును, మేమును కృతార్థుల మయితిమి అని పల్కిరి.

57 ఆ మహర్షు లటుల పలికి పర్వతేశులను జూచి అరుంధతీసహితులై విశ్వకల్యాణార్థము మీ పుత్రిక యగు పార్వతీదేవిని పరమేశ్వరునకు భార్యగా వరించితిమని ముమ్మారు పెద్ద గొంతుకతో పలికిరి, ఆకాశమందు దేవతలు తథాస్తనిరి.

58 అంత వైవాహికలగ్న మెప్పుడు నిశ్చయించితిరని హిమవంతుడు పలుక వారు - రాజా! ఈ ఫాల్గునమాస పూర్ణిమనాడు అభిజిల్లగ్నమని పలుక కన్యాపక్షమువారు అందరును సంతోషించిరి.

59 అంత హిమవంతుడు భార్యాసహితుడై అరుంధతీదేవిని, సప్తర్షులను యథార్హముగ పూజించి సంతోషపడెను.

60-61 ఆ మహర్షు లరుంధతీదేవితో మరల కైలాసమునకేగి సర్వము నివేదించి మీ కనేకులు భక్తభాగవతాదులు సేవకులుండగ మాకీ సేవాభాగ్య మొసగి కృతార్థుల గావించితిరి. కావున మేము ధన్యుల మయితిమని నమస్కరించి శివాజ్ఞను గైకొని వారంద రాకాశ మార్గమున వారి వారి యథాస్థానములకు నక్షత్రస్థానములందు బ్రవేశించిరి.

62 అని యీ విధమున సాక్షా చ్ఛ్రీరామచంద్ర ప్రేరణచే ములుకుట్ల నరసింహావధాని పాకయాజి యను భక్తుడీ సప్తర్షిసందేశమును రచించెను.

ఇట్లు శ్రీ పార్వతీ పరమేశ్వర కల్యాణవైభవమందు సప్తర్షిసందేశమను రెండవ సర్గము పూర్తి యయ్యెను.

అథ హైమవతీ పరమేశ్వర దివ్యకల్యాణ వైభవాత్మక తృతీయస్సర్గః

శ్రీ సూత ఉవాచ॥

తతోఽద్రిరాజ స్స్వసుతా వివాహ, కృత్యే నిమగ్నో నిజ
వైభవాద్ధి, కల్యాణసంభార సుమందిరాదీన్ ప్రకల్ప్య సర్వా
న్ముముదే సమృద్ధం॥ 1

ఉపాసనా ద్మిత్రివదేవ సంస్థం, స్మృత్వా సభార్యం హరి
మాగతం సః, ప్రపూజ్య భక్త్యా హిమవా న్స్వతంత్రా,
దువాచ వాక్యం విభవప్రగల్భం॥ 2

శివస్య మాతా పితరౌ చ బంధూ, ర్న సంతి వై దక్ష మంగీశ
శత్రుః, ఏకోఽథవా ద్వ్యాత్రియువవ ఆగతే, ద్యత్తో న
మహాన్మ సకథం నియుజ్యాద్రోత్॥ 3

అథ హైమవతీ పరమేశ్వర దివ్యకల్యాణ వైభవ మను
తృతీయ సర్గము

1 సూతు డిట్లు చెప్పుచున్నాడు :-

అంత హిమవంతుడు తన కూరిమికూతురగు పార్వతి వివాహ నిమిత్తమైన కృత్యమందు నిమగ్నుడై తనదగు మహావైభవమునకు తగినట్లుగ కల్యాణసంభార మంటపాదుల కల్పించి సంతోషించెను గాని - ఐశ్వర్యముచే కాలవశమున గర్వపడెను అంత -

2 ఆ హిమవంతుడు తన బాల్యమందు చేసిన ఉపాసనచే మిత్రుని వలె తన ననుసరించుచున్న విష్ణుమూర్తిని భార్యతో ప్రత్యక్షము కమ్మని ప్రార్థింప వెంటనే శ్రీ లక్ష్మీనారాయణు లరుదెంచిరి. హిమవన్నగరా జా దేవుని భక్తితో భార్యాయుతుడై పూజించి తన వైభవమెల్ల జూపి చనువున స్వతంత్రతచే నిట్లు పల్కెను,

3 మహానుభావా నా కొక సందేహము కలిగెను. అదేదందురా ? శివునకు మాతాపితృ బాంధవు లెవ్వరును లేరని వింటిని. బలగముగల దక్షుడు శివవిరోధి గాన నాతడు ఈ వివాహమునకు రాడు. ఇక నొకరో ఇద్దరో తుదకు ముగ్గురో వరుని వెంట వత్తురు. అట్లయిన ఈ గొప్పదయిన నా యత్నము వ్యర్థము కానేమో యనిన శ్రీవిష్ణుదేవు డిట్లనెను.

విష్ణురువాచ॥

తథా నవాచ్య శ్శివబాంధవాఖిలా, శివాఽపరాధం ప్రభవే
త్తవాక్య, కుమారణాం ప్రియయ శంకరం త్వం, నోచే
దిదం పూర్ణ శివేతరం స్యాత్॥ 4

అహం బ్రహ్మేంద్రో హ్యదితి దితిసంతాన మఖిలం, నగం
ధర్వా యక్షా హ్యురగప మనుష్యాశ్చ పశవః ఖగా వృక్షా
శ్శైలా స్తృణచయ మహామేర్వాఖు బ్రహ్మ, న్మహా నద్య
స్సింధు స్సకల మపి తద్బంధు నిచయం॥ 5

శ్రీ సూతః :-

శ్రుత్వాఽపి సంశయావిష్ట మిదమాహ హరిర్నృపం.
తదేవ శ్రూయతే వాద్యం శివ స్త్వాయాతి సత్వరం॥ 6

ఆనేతవ్య మతశ్శీఘ్రం గచ్ఛం త్వాహ్వానసైపుణాః,
తథేతి రాజా ప్రస్థాప్య చాన్యమాప్త మువాచవై॥ 7

త్వం గచ్ఛ ప్రమార్గా ద్గత్వాత్ర దృష్ట్వా సర్వం నివేదయ,
సర్వాంవ్యర్థం భవిష్యంతి వా నవేతి ప్రవేదనే॥

సతుగత్వా సమాగత్య సార్భక స్య బ్రవీదిదం,
ప్రత్యేకైకపద్ధిమార్గే గత్వా నగతవా నృప॥

4 అట్టినుట శివాపరాధమగును. సర్వులును శివుని బాంధవులే సుమీ! నీవు వెంటనే శివునకు మ్రొక్కి క్షమాపణము కోరుము. లేనిచో నిదంతయును నమంగళమే యగును, తప్పదు. ఈ నా మాటను వినుము,

5 నేనును, బ్రహ్మేంద్రులును, అదితి దితి సంతాన మంతయును, గంధర్వ, యక్ష, ఖగ, నాగ, వృక్ష, శైల తృణాదులును! అణువు మొదలు మహామేరువుల పర్యంతమును, పెద్ద నదులు, సాగరములు, మొదలయిన దంతయును శివుని బాంధవులే యగుదురు సుమీ అని చెప్పెను.

6–7 శ్రీ సూతుడు చెప్పుచున్నాడు :–

ఓ శౌనకాది మునీశ్వరులారా ! నారాయణు డటుల చెప్పినను ఐశ్వర్యభావమున ఉదాసీనతలో నున్న పర్వతరాజును జూచి – శ్రీమహావిష్ణు విట్లు ధోరణి మార్చి పలికెను. రాజా ! అవిగో ! మంగళతూర్యఘోషములు వినబడుచున్నవి, సదాశివుడు శీఘ్రముగ వచ్చుచున్నట్లున్నది మన ఆహ్వానసంఘమువారిని పంపి వారిని వెంటనే యెదుర్కొనజేయుము. అన – పదివేల ఆహ్వానసంఘము వారిని పంపి – యింకను సందేహముచే ఆప్తుడయిన నొక మిత్రుని పిలచి యిట్లనెను. ఓ మిత్రమా !

8–9–10 నీ వీ ప్రత్యేకరహస్యముగు ఏకపదీమార్గమున ఆ వాద్యములు గల ప్రదేశమునకు వెళ్ళి అంతయును చక్కగా పరిశీలించి వారు రాకమునుపే నావద్దకు వచ్చి తెలుపుము. నేను సిద్ధము గావించిన గొప్పదయిన ఈ యత్నమంతయును వ్యర్థమగునా కాదా యని ముందు నేను తెలుసుకొనెదను అని పంప – అతడు వెళ్ళి, తల యును కాళ్ళును సన్నన. పొట్టలావుతో కొంత వికారముగా నున్న కురూపివానిని వెంటనిడుకొని వచ్చి ఇటుల పలికెను. అయ్యా! నేను యెంతదూరము వెళ్ళినను – దానికంతదూరముగా వాద్యఘోషము

యావచ్చదూరం ప్రగతో ఽపిశబ్దః, సంశ్రూయతే మంగళ
వాద్యఘోషం, ఏకోఽపి నాగాతి క్వచిచ్చ వృద్ధో వృషాధి
రూఢో గృహ్యుక్త ఆగాత్॥ 8-9-10

స ఏవ తవ జామాతా తస్య పుత్ర స్త్వయం శిశుః,
బుభుక్షా బాధిత స్తూర్ణ మానీతో ఽస్మి తదాజ్ఞయా॥
భోజనం దేహి రాజేంద్ర! వరపూజాం తతః కురు,
తథేతి విమనా రాజా పాచకేభ్యో ఽర్పయ చ్ఛిశుం॥

మహానసే పాచక ష ట్సహస్ర, మశక్త మాసీ చ్ఛిశుభోజ్య
దానే, తతః కుమార స్స్వయమేవ గత్వా, శాలాయుతం
భక్షితవాన్ గణేశః॥

తుష్టో న బాలో హ్యవదత్ప్రదేయ మన్నం జలం తండుల
సూప మాజ్యం, శాకాని క్షీరం దధిపాత్ర కాష్ఠాన్, గుడా
దికం వస్త్రసుమందిరాణి॥ 11-12-13-14

తం దృష్ట్వా నృప ఆహ శౌరి మనఘం భీత్యాకుల స్సంభ్ర
మాత్, కృష్ణో కింకరవాణి చేత్యగవచ శ్శ్రుత్వా హసన్
సత్వరం, దూర్వాయుగ్మ మథాసయన్ గణపతిం భుంక్ష్వేతి
హస్తే దదౌ, భుక్త్వా తృప్తి ముపాగత స్స పితరం ద్రష్టుం
జగామార్భకః॥ 15

తతశ్చ విష్ణుః ప్రహసన్ గిరీంద్ర, మాహా త్వ మజ్ఞానవశా
న్మహేశం, అనాదృత స్తస్య మహత్త్వ మేతత్. దితః పరం
జానీహి పర్వతేంద్ర॥ 16

వినబడుచునే యున్నది. ఒకరయినను ఆ మార్గమున వచ్చుటలేదు. కాని తుదకొక వృద్ధుడు కుంటి ముసలివృషభముపై ఈ బాలునితో కూర్చొనిరా చూచితివి. విచారింప నాతడే మీ కల్లుడు కానున్న వ్యక్తియట. ఈ కుర్రవా డాయన మొదటిభార్యకు పుత్రుడట. ఆకలిచే బాధపడు చీతనిని - కాబోవు మీ యల్లుని యాజ్ఞచే తీసి కొనివచ్చితిని. వీనికి వెంటనే భోజనము పెట్టింపుడన - విరిగిన మానసముతో హిమవంతుడా కుర్రవానిని పాచకుల కర్పింపజేసి ఆలోచించుచుండెను.

11-14 ఆ వంటశాలయందు గల ఆరువేలమంది వంటచేయువారును ఆ కుర్రవానికి తృప్తిగా వడ్డించుటకు చేతగాని వారయిరి. తుదకా పసివాడు లేచివెళ్ళి అచ్చట పదార్థములు, నిల్వయున్న ధాన్యాదులును శాలతో సహా భక్షించి తృప్తిజెందక వంటవారితో, తదితరులతో - అయ్యా ! అన్నమున్న చూపెట్టుడు. అది లేనిచో తండులములు, పప్పు, నెయ్యి, శాకములు, దధి, క్షీర,పాకములైనను నా కొసగుడు. వంటకట్టియలు పాత్రలు, గుడము, వస్త్రమాల్యాదు లయినను నాకు భోజ్యములేయని కల్యాణశాలల కెగబ్రాకి భక్షింపసాగెను.

15 హిమవంతుడు స్వయముగా నా కృత్యమునుజూచి భీతిచే నాకులత చే భ్రమించి శ్రీ మహావిష్ణుని ప్రార్థింప యాత డచ్చటికి రా నాతనితో ఓ మహావిష్ణో ! ఇంక నే చేయున దేమి యని మొరలిడ శ్రీహరి నవ్వుచూ నీ వటుండమని హిమవంతునితో చెప్పి రెండు గరికపాచలు తెప్పించి - ఓ గణపతీ ! నీవు ప్రస్తుతము వీటిని భుజింపుమని ఆ కుర్రవాని కందజేసిన నాతడవి యారగించి తృప్తుడై - నేను మా తండ్రిని విడచి యుండలేను, వెళ్లెదనని వెళ్ళిపోయెను.

16 అంత విష్ణుమూర్తి నవ్వుచు ఓ రత్నగిరిరాజా ! నీవు అజ్ఞానముచే శివుని అనాదరణము గావించితివి. దాని ఫలమే యిదంతయును - చూచితివి గదా. ఇకమీదట నయినను జాగ్రత నవధరింపుము.

* కర్తవ్యంకిమనంతరం తవగృహే నాస్త్యక్షతాఃపూజితుం,
ఆయాత్యద్య వరః ప్రపూజనకరాణ్యన్యాని నాస్త్యేవహి,
ఏతత్సర్వ మపీశ్వరస్యతు తృణం బాలస్య నాలం త్వయా
చానీతంహి పదార్థవస్తు నిచయం పశ్యాద్య తస్యోచితం॥ 17

ఇత్యుక్త్వా సర్వకల్యాణవస్తూన్ సంగృహ్య పద్మజం,
త్వం పత్నీసహిత స్తూర్ణ మాగచ్ఛేతి స్మృతో హరిః॥ 18

తతః పశ్యత్సు తద్రాజబంధుబృందేషు పద్మజః,
ఆగత స్సర్వ మాహృత్య చాకాశా ద్విద్యుత్ప్రభః॥ 19

గంధర్వా నథ కిన్నరా న్సపణావా న్యక్షాంశ్చ విద్యాధరాన్,
సిద్ధాన్ కింపురుషాంశ్చ దివ్యవసనాన్ దేవాన్ఋషీన్ రాక్ష
సాన్, కల్పద్రూ నథ కామధేను సహితం చింతామణిం
చాప్సరాన్, బ్రహ్మర్షీంశ్చ సరస్వతీం పరివహాన్ సంప్రాప్త
వాన్ పద్మజః॥ 20

---

* వ్యా:- ఇత్యేవంతృతీయసర్గే 1శ్లో॥ ఆరభ్య 17శ్లోకపర్యంత కథోక్త్యా ఈశ్వరస్య మహిమా త్వనంతం. దేవతాత్మ హిమాద్రిరాజోఽపి ఐశ్వర్య గర్వాత్ త న్మాయయా భ్రామితః. కిముత ! తదితరేషా మిత్యర్థః. తస్మా చ్ఛివద్వేష మన్యద్వేషంచ అజ్ఞానాచ్చ సన్నిపాత రోగాచ్చ భవేత్. తస్మాత్ జాగ్రత జాగ్రతేతి భావః॥

* 17 ప్రస్తుతము నీ సౌధమందు వరపూజ కక్షతలయినను లేవు గదా. ఇంక చేసెడి దేమున్నది ? అదిగో ! వాద్యధ్వనులు సమీపించుచున్నవి, శివుడు వచ్చుచున్నాడు. వరపూజా ద్రవ్యములు లేవు. గాన నీదగు ఐశ్వర్య మంతయును శివున కొక తృణప్రాయము. ఒక బాలుని చద్దికి చాలదేమి. కావున నివి శివేతరములగుటచే శివుని కల్యాణమునకు పనికిరావు. పనికి వచ్చెడి వేవందువా చూడుము.

18 అని చెప్పి శ్రీహరి శివకల్యాణార్థమగు సమస్తవస్తువుల గైకొని పత్నీసహితుడవై క్షణకాలములో నీ విచ్చటికి రమ్మని బ్రహ్మదేవుని మనసా స్మరించెను. ఆ క్షణమందే-

19 అంత నచ్చట గల రాజబంధువులంద రాశ్చర్యముగ జూచుచుండ సర్వమును వెంట నిడుకొని ఆకాశమునుండి బ్రహ్మదేవుడు మెరుపువలె ప్రకాశించుచు నచ్చటి కవతరించెను. ఆ విశేషము లేమందురా ? వినుడు.

20 గంధర్వులు, కిన్నరులు, వాద్యములతో యక్షులు, విద్యాధరులు సిద్ధులు, కింపురుషులు, దివ్యులగు సనక సనందనాదులు దేవర్షులగు నారదాదులు, బ్రహ్మర్షులు, కల్పవృక్షము, కామధేనువు, చింతామణి, అప్సరసలు - వీటితో తన భార్య యగు సరస్వతీదేవీ సమేతుడై బ్రహ్మదేవు డచ్చటికి చేరెను.

---

* వ్యాఖ్య :- ఈవిధమున 3వ సర్గ 1వ శ్లో. మొదలు 17వ శ్లోక పర్యంతము చెప్పబడిన కథచే తెలియదగిన దేమన - ఈశ్వరుని శక్తి అనంతము. అంతటి దేవాంశసంభూతుడగు హిమవంతుడు సహితము ఐశ్వర్యగర్వముచేత తన్మాయామోహితు డయ్యెను. అందువలన తదితర సామాన్యుని గూర్చి చెప్పతగిన దేమున్నది. కావున శివ ద్వేషము, అన్నద్వేషము అజ్ఞాన సన్నిపాతములచే సంభవించును. అందుచే [illegible]

క్షణా త్సర్వం సిద్ధం నగరమథ కైలాససదృశం, తతో భేరీ
శంఖాః పణవపటహాః కాహళరవః, జగా ఢక్కానాద
ప్రదనుమురజస్త్వానకముఖా, మృదంగాద్యై ర్వీణా మురళిరవ
యుక్తాప్సరనృతిః॥ 21

ఏతస్మిన్ సమయేతు వాద్యవిభవై రాహ్వానసంఘూర్ణితో
భక్తాన్యోగగణాంశ్చ జ్ఞానమహితాన్ తత్పార్శ్వదాన్సన్మునీన్
యక్షేశంచ నిధీంశ్చ సిద్ధనికరాన్ వేదాన్పురాణాగమాన్
సద్రూపాన్ సగణాన్ పరిగృహ్య వరద స్సంప్రాప్తవాన్
శంకరః॥ 22

వృషంతు ధర్మం భువనైకసుందరం, వృషాధిరూఢ శ్శత
కోటిమన్మథః, తద్ధ్వజాలం వరరత్న హాటకం, చాస్వర
తేజోమయ వస్త్రపాదుకే॥ 23

దృష్ట్వా సభార్యో హిమవాన్స విష్ణు, స్సంపూజ్య భక్త్యా
స్వపురం నివేశ్య, వరంచ సంపూజ్య విధానతో ర్వాం ప్రావే
శితః కల్పిత పారిజాతైః॥ 24

21 అంత విష్ణుదేవుని సంకల్పముచే నొక క్షణములో నా ప్రదేశమంతయును కల్యాణవస్తుసమేతమై కైలాసముగ మారెను. భేరీపణవ శంఖ పటహ కాహళ మంగళవాద్యధ్వనులు చెలరేగెను. ఢక్కా మురజాద్యానక ధ్వను లంతటా వినిపించుచుండెను. మృదంగ వీణా వేణు తాళ మురజములతో అప్సరనాట్యము చెలగుచుండెను. సర్వము సిద్ధమయ్యెను.

22 అట్టి శుభసమయమందే సర్వమంగళవాద్య విభవాదులతో నాహ్వానసంభూర్చితుడై భక్తయోగిజ్ఞానుల సంఘము వలగొన - దివ్యభాగవత దేవర్షిముని పార్షద ప్రమథగణముతో నవనిధులను వెంటబెట్టుకొని సఖుడయిన కుబేరుడు ముందు నడువ - సిద్ధులును, వేద పురాణేతిహాసాగమాదులును స్వరూపధారులై రా సర్వపరివారముతో శంకరుడా పురము బ్రవేశింప బంధుస్త్రీజన పరివారుడై హిమవంతు డా శివున కెదురేగి దర్శనమాచరించి బ్రహ్మానంద నిమగ్నుడయ్యెను.

23 అచ్చట నాపరమేశ్వరు డారోహించినధర్మమను వృషభము భువనైక సుందరమై యొప్పెను. ఇక నా వృషభము నారోహించిన పరశివుడు శతకోటిమన్మథాకారుడుగను, ఆయన ధరించిన వస్త్రభూషణములన్నియును నవరత్న హాటకమయములుగను, అనర్ఘ తేజోమయము లాతని దివ్యపాదుకలుగా నుండుట చూచి సర్వులును బ్రహ్మానంద భరితు లయిరి. అంత -

24 భార్యాసహితుడై హిమవంతుడు శ్రీమహావిష్ణుమూర్తిని ముందిడుకొని శివుని గాంచి భక్తిచే పూజించి స్వీయపురమను ఊరెరిగించి వరపూజ విధివిధానముగ గావించి కల్పవృక్ష కామధేను చింతామణి పారిజాతములచే కల్పితమై వారందరకును నివసించుటకు యోగ్యమగు మహాసౌధమున వారిని బ్రవేశింపజేసెను.

తత్రాగతా స్సర్వమహాత్మభారా ద్భూగోళమ ప్యుత్తర
నిమ్న మాసీత్, తత్రైవ పశ్యేతి వరం ప్రగృహ్య, శివా
దగస్త్యః ప్రగతశ్చయామ్యాం॥ 25

మార్గే త్వనేకాన్ శివవిష్ణుక్షేత్రాన్, ప్రకల్ప్య వింధ్యం
ప్రణతం ప్రపాల్య, స దక్షిణే సహ్యశిరఃప్రదేశే చకార
వాసం భగవా నగస్త్యః॥ 26

యావజ్జగద్భార సమో హ్యగస్త్య-, తత్తుల్య ఏవాఽస్య
కమండలుశ్చ, అతోత్తరం పూర్వవదేవ సుస్థం, కల్యాణ
మత్రైవ స్థిత స్స దృష్టః॥ 27

శ్వ ఏవ కల్యాణ మితి ప్రబోధ్య గృహం ప్రవిశ్యాద్రి
నృపః పరేద్యుః, కాలేతు కృత్వా నిజకాల్యకృత్యం,
కల్యాణసౌధం ప్రవిశ త్స్వకీయైః॥ 28

శివోఽపి యాత్స్నశ మహర్షిసంఘైః, కల్యాణసన్మంటప మావి
రాసీత్, సుమంగళీభి ర్మునిదేవసిద్ధ, నార్యాదిభి ర్వేద
విద్భిశ్చ వాద్యైః॥ 29

25-26 కాని అప్పటికి ప్రపంచమున గల మహాత్ములందరును చేరుట వలన భూగోళము భారముచే నుత్తరమునకు కుంగెను. శివు డగస్త్యుని పిలచి నీకు నా కల్యాణవైభవ మప్పటికే కనబడును. కావున నీవు దక్షిణదేశమున కేగుమన శివాజ్ఞచే నాత డా మార్గమున ననేక శివ విష్ణ్వాదిక్షేత్రములు ప్రతిష్ఠింపుచు మార్గమధ్యమున వింధ్యపర్వతరాజు ప్రణతుడుకా నాతని నటులనే యుండుమని పాలించి దక్షిణ దిశాగ్రమున గల సహ్యాపర్వతశిఖరమందా భగవంతుడగు నగస్త్యుడు నివసించెను. అంత భూమి యథావిధ మయ్యెను.

27 ఈ సర్వజగమెంతభారమో ఆ యగస్త్యుడంగుష్ఠప్రమాణు డైనను అంతటి భారము గలవాడు. అతనివంటిదే తత్కమండలమును. కావుననే మరల ఉత్తరోన్నతము, దక్షిణనిమ్నముగ భూమి యయ్యెను. ఆత డచటనుండియే పార్వతీపరమేశ్వర కల్యాణమును కనుగొనుచుండెను.

28 అంత నా హిమవంతుడు పరశివునితో రేపే కల్యాణమని తెలియజేసి స్వీయగృహము జేరి మరునాడు ప్రభాతమునలేచి నిత్యకృత్యము లాచరించి గౌరీపూజాంకురారోపణ నాందీముఖములు సలిపి స్వీయ పరివారముతో లగ్నమునకు పూర్వమే కల్యాణ మంటపమున బ్రవేశించెను.

29 అంత పరమేశ్వరుడును స్వకీయ యక్షేశ మహర్షి సురాసుర ప్రమధ సంఘముతో వాద్య ఘోషముతో నా కల్యాణ మంటపమునం దావిర్భవించెను. ముని దేవ సిద్ధుల భార్యలగు సుమంగలీ నివహముతో మంగళ వాద్యములతో వేదవిదులతో నా మంటపము శోభించెను.

వివాహకృత్యం కమలోద్భవస్తు ప్రచాలిత శ్శంకరపక్షతస్సః
హిమాద్రిపక్షేతు బృహస్పతిశ్చ, వర్గద్వయం విష్ణుమయం
సమస్తం॥ 30

సతీయుతోఽద్రీశ మహీపతిస్తు, ప్రక్షాళ్య పాదౌ పరమేశ్వ
రస్య, మూర్ధ్నాధృతః పాదజలం సవస్త్రం, మధుం దదౌ
చేల శిరస్కృతేహి॥ 31

తతః కన్యాం వేణుపాత్రే చాసీయాత్రి చతుర్ముఖః!
శివస్య గోత్రప్రవరా మువాచేదం సువిస్మయం॥ 32

(బ్రహ్మ) అనంతకోటి బ్రహ్మాండ పర్యంతం శివమస్తు వై,
గోత్రే సదాశివాఖ్యేతు నప్త్రే పరశివస్యచ॥

పరమేశస్య పౌత్రాయ మహేశ్వరసుతాయతు,
శంకరాయ స్వభక్తానాం వరాయేత్యుక్తవాన్ త్రిధా॥ 33-34

గీష్పతి స్స ఉవాచేదం బ్రహ్మాండం శివమస్తువై,
ప్రథితే కాశ్యపే గోత్రే కన్యాం నప్త్రీ మజస్యతు,

కశ్యపస్యతు పౌత్రీంతు హిమవన్నగపుత్రికాం,
భవానీంచ సతీం గౌరీం పార్వతీం దాస్యతే త్రిధా॥ 36

30 అట్టి వివాహ కృత్యమందు శివుని పక్షమున సాక్షాద్బ్రహ్మదేవుడే పురోహితుడై నిలిచెను. హిమాద్రిరాజు పక్షమున బృహస్పతి బ్రహ్మత్వము వహించెను. ఈ రెండు పక్షములకును కార్య నిర్వాహకుడును పెండ్లిపెద్ద విఘ్నమూర్తియే యౌటచే ఆ సర్వమును విఘ్నమయ మయ్యెను. అంత

31 హిమవన్మహారాజేంద్రుడు పత్నీ సహితుడై సాక్షాచ్ఛంకరుని పాద ప్రక్షాళనమాచరించి ఆ శుద్ధజలమును పత్నితో శిరమున జల్లుకొని సువర్ణ వస్త్రమును తెరగా నేర్పరచి-వస్త్రభూషాదులచే మధుపర్కా-దుల నొసగి ధన్యుడ ననుకొనెను.

32 అటుపిమ్మట పార్వతీదేవిని వెదురు పాత్రమందు కూర్చుండజేసి తెర కివ్వలి భాగమున తలిదండ్రుల మధ్యన ఉంచి పిమ్మట బ్రహ్మ దేవుడు శివుని అద్భుతమగు గోత్ర నామములీ విధముగ తెలియ పరచెను -

33 శ్రీ మదనంత కోటి బ్రహ్మాండములకును శుభము కలుగుగాక - సదాశివ గోత్రోద్భవుడగు పరశివునకు మునిమనుమడును, పరమే శ్వరునకు పౌత్రుడును, మహేశ్వర సుతుడు నగు, స్వకీయభక్తు లకు శంకరుడను కల్పిత నామధేయము గల పరమాత్మ యగు వరునకు - అని ముమ్మారు వుచ్చరించెను.

34-36 ఆ వెంటనే హిమవంతుని పక్షమున బృహస్పతి యిట్లు గోత్ర నామముల తెలియబరచెను. మనము నివసించు బ్రహ్మాండమునకు శుభము కలుగును గాక, సుప్రసిద్ధమగు కాశ్యప గోత్రోద్భవుడగు బ్రహ్మదేవునకు మునిమనుమరాలును, కశ్యపబ్రహ్మర్షికి మనుమ రాలును, హిమవంతుడను పర్వతరాజునకు ప్రస్తుతము పుత్రికా భావమున గల ప్రకృతి, భవాని, గౌరీ, సతి యను నామములు గల సాక్షాత్పార్వతీదేవిని భార్యగా హిమవంతుడు సమర్పించు చున్నాడని ముమ్మారు గొప్ప కంఠముతో వివరించెను.

కన్యాదాన మనంతరంతు కృతవా న్మాహేశ్వరస్యాద్రిరాట్
స్వీయస్థా న్బహురత్నఖాండ నిచయాన్ ధేన్వాదికం దత్త
వాన్, మూహూర్తేతు సజీరగం గుడ మథాక్షి ప్తం తయో
శ్శిరస్యోః, అన్యోన్యం పరిపశ్యతుః పరశివౌ శ్రీ పార్వతీ
శంకరౌ॥ 37

మాంగళ్యంహి బబంధ శంకరగురు శ్శ్రీలోకమాతా గళే
శ్రీదం దివ్య మశేషపుం స్త్వ వనితా దాంపత్య సంధాయకం,
బ్రహ్మేంద్ర మహేంద్రమాని శివదం త్రైలోక్యసంప
త్ప్రిదం, మాంగల్యప్రద మర్థపుత్రి ఫలదం విశ్వప్రమోదం
శుభం॥ 38

నానావాద్యనినాద మంగళరవే చార్ద్రాక్షతారోపణే,
చానందాదిక మాదిరే హరిసతీ వాణీశచీ స్త్రీగణం,
గీతం చాప్సరసంఘ సంయుతసురా విద్యాధరా స్సంజగు
స్సశ్రావ్యం యజు రుక్త్రి సామనిగమం ప్రోచు ర్మహా
మాపయః॥ 39

పార్వత్యా విమలాంజలౌ ప్రనిహితా యా ఇంద్రనీలాయి
తాః, న్యస్తా శంకర హ స్తయోశ్చ విలసద్యాః పుష్పరాగా
యితాః, ప్రస్తాయా శ్శివకాయభూషమిళితా వజ్రాదిరత్నా

37 అటుపిమ్మట సదస్యులు తథాస్తన హిమవంతుడు పార్వతీదేవిని శివునకు సువర్ణపాత్రోదకాక్షత పుష్పపూర్వకముగ కన్యాదానము గావించెను. తనయం దుద్భవించిన అనేక రత్న సువర్ణ ఖాండము లను, ధేనువులు మొదలుగాగల దక్షిణయును సమర్పించెను. అంత సుముహూర్తసమయమేర్పడ దంపతుల శిరస్సులందు గుడజీరగ ముల నుంచి– తెరను తీసివైచిరి. ఆ వెంటనే పార్వతీ పరమేశ్వ రులు మంత్రిపురస్సరముగ పరస్పరమును చూచుకొనిరి.

38 సకలలోక కల్యాణప్రియుడగు శంకరుడును, ఆ సర్వమంగళయు లోకమాతయగు శ్రీ పార్వతీదేవి కంఠమందు మాంగళ్యమును బంధించెను. ఆ మాంగల్య మెట్టిదన ఐశ్వర్యప్రదము, దివ్యము సర్వలోక స్త్రీపురుషులకు దాంపత్యసంధాయకమూలము. బ్రిహ్మో పేంద్ర మహేంద్రులకు పైతము మంగళకరము, త్రైలోక్యసంప త్ప్రదము, లోకమంగళప్రదము, ధనధాన్యసంతతికరము, విశ్వ మోదకరము, లోకసౌభాగ్యదాయకము నగును.

39 ఆ వెంటనె సకలవాద్య వినాదపూర్వక మంగళగీతములు చెలరేగు చుండ – దంపతు లార్ద్రాక్షతారోపణమును మంచి ముత్యములతో గావించు సమయమున సాక్షా చ్ఛ్రీమహాలక్ష్మీదేవియు, సరస్వతీ దేవియు, ఇంద్రా ణ్యరుంధతీ మొదలగు దేవతామునిస్త్రీలును, అప్సర సుర నర విద్యాధరాదులును ఆనంద మానందమని పాడిరి. మహర్షులు ఋక్సామగానములు శ్రవణానందముగ గావించిరి. ఆ మంచి ముత్యముల సొంపు వినుడు.

40 అట్టి ఆర్ద్రాక్షతారూపమున గల ముత్యములు పార్వతీదేవి అంజలి యందు మొదట ఉంచబడి ఆమె శరీరకాంతితో మిశ్రితమై ఇంద్ర నీలమణులవలె ప్రకాశించెను. కాని వెంటనే అవి శంకరునిఅంజలి యం దుంచబడి పుష్యరాగములవలె శోభించెను. పిమ్మట పార్వతీ దేవి శివుల శరీరములందుజారి వస్త్రభూషాదులపై శేషముచే వజ్రాది నవరత్న కాంతి చేతను ప్రకాశించు చుండెను. అట్టి పార్వతీ

యుతాః, ముక్తాస్తా శ్శుభదా భవంతు జగతాం గౌరీశ
వైవాహికాః॥ 40

(షట్పదీభృంగ వృత్తమ్)

బ్రహ్మ గ్రంథి నిబద్ధవాన్ శివశివా వస్త్రైకతః పద్మజః
తత్రస్థా న్వివిధాన్ ప్రపూజనవిధౌ యక్షేశ నారాయణౌ,
కల్పద్రూన్ సహ కామధేనుసహితం సంస్థాప్య మధ్యే సభం,
యేషాం యేచ ప్రకామితం మణిగణా న్నవ్యాంబరాన్
హాటకాన్, భూషాభూ త్యధికార దివ్య సదనారామాది
లోకాంతరాన్, భక్ష్యం భోజ్య మశేష పానవిచయం తాన్
దాపయామాసతుః॥ 41

ప్రధానహోమేతు గిరీశకన్యా, మశ్మాన మారోప్య ప్రదక్షి
ణాదీన్, ప్రధానహోమం విదధే తతస్తౌ గౌరీశవౌ సాప్త
పదం గతౌహి॥ 42

తతోగ్నిసాక్షికే పాణిగ్రహణాఖ్యే సుమంగళే,
సభార్యో హిమవా న్ప్రాహ శివం నిర్దిశ్య పార్వతీం॥ 43

ఇయం శివా మమ సుతా త్వదీయ సహధర్మిణీ,
ప్రతీచ్ఛ చైనాం లోకేశ పాణిం గృహ్ణీష్వ భద్రదం॥ 44

గౌరీకల్యాణము



కలాభ్యాం చూడాలంకృత శశికలాభ్యాం నిజతపః
ఫలాభ్యాం భక్తేషు ప్రకటితఫలాభ్యాం భవతు మే
శివాభ్యా మస్తోకత్రిభువన శివాభ్యాం హృది పున
ర్భవాభ్యా మానందస్ఫుర దనుభవాభ్యాం నతిరియమ్ ॥

శంకర వైవాహిక మహోత్సవమందు ఆ విధములచే ప్రకాశించిన ముత్యములు సర్వ బ్రహ్మాండములకును శుభము లొసగునుగాక.

41 (షట్పదీభృంగ వృత్తము)
అంత నాబ్రహ్మదేవుడు పార్వతీ పరమేశ్వరుల వస్త్రాగ్రము లేకముగ చేసి బ్రహ్మగ్రంథిని గావించెను. ఆ సభయందున్నవారిని వారివారి మనోభీష్టానుసారముగ పూజించుటకై ఇరు పార్శ్వములకును కుబేరుడును నారాయణుడును నిలచి సభామధ్యమున కామదములగు కల్పవృక్ష పారిజాత కామధేను చింతామణులను స్థాపించినవని యెవరి మానసమున నేవి కావలయునని కలవో ఆ విధమున మణిగణ దివ్యాంబరహాటకాది భూషణములును ఉద్యోగాధికారములును దివ్యసదనారామ లోకాంతర భక్ష్య భోజ్యాన్న పానాదులను తృప్తిగా నొసగి సంతోషపరచెను,

42 అంత ప్రధానహోమమున పార్వతీదేవిని అశ్మారోహణము గావించి దంపతులచే నగ్నిప్రదక్షిణాదులును, మైనాకునిచే నందివ్వబడిన లాజహోమానంతరమున - సప్తపదీప్రామాణ్య దంపతీ కృత్య మాచరింపజేయబడెను.

43 పిమ్మట నగ్నిసాక్షిగ పాణిగ్రహణ మంగళకృత్య సమయమున భార్యాహితుడై హిమవన్నగరాజు పార్వతిని చూపుచు పరమేశ్వరునితో నీ విధమున బలికెను. వినుడు.

44 ఈ ఇదమానిర్దేశ్యస్వరూపురాలగు నీ మంగళప్రద పార్వతి నాకు పుత్రిక. నీవు స్వంపదనిర్దేశ్య పరమాత్మవయినను నీకు సహధర్మచారిణియే యగును. ఏలయన నీవు లోకేశుడవు. కావున నింతవరకును నేను నాది యని భావించిన వస్తువును నీ కర్పించుచున్నాను. దీనిచే నీ కికషిద నీమె స్వీయమే గావున స్వీకరింపుము. ఈమెను పాణిగ్రహణము మీరు గావించినచొ సర్వ బ్రహ్మాండములకును మంగళ మీ క్షణమందే యేర్పడును.

తచ్ఛ్రుత్వా పార్వతీం వీక్ష్య పాణిం స్వీకృతవాన్ శివః,
తత్పాణిగ్రహణే సర్వే బ్రహ్మానందం ప్రపేదిరే॥ 45

తదాభవ త్పుష్పవృష్టి ర్దేవదుందుభి నిస్వనం,
తత్రస్థ సర్వసంతోష దివ్యశబ్దాదికం హ్యభూత్॥ 46

తత్పార్వతీ మహేశస్య కల్యాణం లోకశంకరం,
దృష్ట్వానుజ్ఞా మనుప్రాప్య గతా శ్శంకర బాంధవాః॥ 47

తతః ప్రస్థాపయే త్యద్రిరాజ మాహ సదాశివః,
తథేతి పార్వతీం త్యక్తు మనిచ్ఛన్నపి చాద్రిరాట్॥ 48

నానారత్న విభూషణాన్ రథగజానీకాన్ హయాన్ కంబళాన్
దాస్యాదీన్ హరణం ప్రయుజ్య తనయాం ప్రస్థాపిత శ్చాద్రి
రాట్, మార్గే మారసతీం ప్రపాల్య నిఖిలాన్ ప్రస్థాప్య
స్వీయాన్ శివః, కైలాసం నిజకేళిమందరవరం ప్రావేశయత్
పార్వతీం॥ 49

మారోఽపి కజ్జలారూపాత్ స్త్రీణాం నేత్రే ష్వసంగతః।
స్థిత్వా రతీం స్వరూపేణ రమయామాస వైవరాత్॥ 50

45 శివుడా వాక్యమును విని పార్వతీదేవిని జూచి – తన దక్షిణ హస్త
ముతో నామెపాణిని గ్రహించెను. ఆ సమయమున సర్వబ్రహ్మాం
డములను బ్రహ్మానందనిమగ్న మయ్యెను. హిమవంతుడు తాను
కృతార్థుడ ననుకొని భార్యతో మైమరచి యానందించెను.

36 ఆ సమయమున నచేతనములకును ఆనందమును తెలియచేయు
పుష్ప వృష్టియు నా నా వా ద్య ము లు ను మ్రోగించకనే
మ్రోగుట యను సర్వసంతోషకరమయిన దివ్యమంగళోద్ధ వినాద
మేర్పడెను.

47 అంత నా మహోత్సవము చూడవచ్చిన శంకర హిమవత్ పర్వత
రాజ బంధుజను లందరును శ్రీ పార్వతీపరమేశ్వరుల కల్యాణ
మహోత్సవములను తిలకించి వారి యనుజ్ఞచే వారివారి నివాస
ములకు జనిరి.

48 అంత నీ పుత్రికతో మన్మ్త ప్రయాణము చేసి పంపుదని హిమ
వంతుని శంకరు డడుగ నాతడు పార్వతీదేవి యను ప్రకృతిని
వదలుట కిచ్చ లేకున్నను పరమేశ్వరార్పణముగ పంపదలచి–

49 ఆ హిమవన్నగాధిరాజు అనేకరత్న భూషణములును, రథ గజ
తురగ పదాతి గణమును, దాసీజనులను, కంబళాదులను హరణ
ముగా నొసగి పంప పరిజనులతో నా దంపతులు కైలాసమున
కేగుచు – మార్గమధ్యమున వచ్చి శరణు వేడిన రతీదేవి ననుగ్ర
హించి ప్రమథగణముతో శివుడు తన కేళీమందిరమగు కైలాస
మున కేగి స్వీయాంతఃపురమున పార్వతీదేవిని ప్రవేశింపజేసెను.

50 శివుని వరానుగ్రహమున మన్మధుడు రతీదేవికి మాత్రము
పూర్వము వలెనే స్వస్వరూపమున నుండి తా వనంగుడై తదితర
స్త్రీలు తమ కన్నులకు ధరించు కాటుకరూపమున నుండి లోకరమ
ణము గావించుచుండెను.

ఏకాంతేతు కథంచి దద్రితనయా ముత్పాద్య వైషణ్ముఖం
దేవేభ్యః ప్రదదౌ శివస్సతు ఖలం తత్తారకం సంగరే।

హత్వా లోకసుఖం దదౌ హరసుత స్కంద శ్రీమూర్త్యా
త్మకః, సేనానీ హ్యభవత్తత స్సతు పితు ర్బ్రహ్మోపదేష్టా
గురుః॥ 51

శ్రీసూతః ఉవాచ :-

శ్రీదం భక్తిద మార్తినాశనకరం సంతాన సంపత్ప్రదం
ఆరోగ్యం పశుధాన్య భూరిధనదం దాంపత్య ప్రేమైక్యదం
శ్రోత్రానందకరంహి ముక్తిశకటం పౌరాణికం చిన్మయం
పార్వత్యాఃపర మేశవైభవమిదం శృణ్వంతు మానీశ్వరాః॥52

ఇత్యుక్తో పూజిత స్సూత శ్శౌనకాదీ నథాబ్రవీత్
తత్ర రామకథాం పూర్ణం పార్వత్యై ప్రాహ శంకరః॥ 53

కృష్ణోత్తరతటే దుర్గాక్షేత్రే విజయవాటికే
కృష్ణలంకే చిత్రకూటే సాతూ ద్రామస్య సన్నిధౌ॥ 54

ములుకుట్లోపనామ్నా శ్రీ నారసింహావధానినా
ఖండకావ్య స్వరూపేణ కల్యాణం పార్వతీశయోః॥ 55

51 అటుపిమ్మట నేకాంతమున వేదోక్తవిధమున పార్వతీదేవి యందు శివుడు షణ్ముఖుని తనయునిగ నుత్పాదించి దేవతల ప్రార్థింప వారికి సేనాధిపతిగ నొసగెను. ఆ కుమారస్వామియును వారితో నేగి తారకాసురుని వధించి సర్వలోకములకు సుఖమును కలుగజేసి త్రిమూర్త్యాత్మకుడగు నా స్కందుడు దేవసేనాపతియై - తుదకు తండ్రికిని బ్రహ్మోపదేశము చేయుటచే గురుమూర్తి యని ప్రసిద్ధి వడసెను.

52 సూతుడు చెప్పుచున్నాడు :-

ఈ పార్వతీ పరమేశ్వర కల్యాణవైభవ చరితము పఠించువారికిని వినువారికిని శ్రోత్రానందదము, భక్తిదము, ఆర్తినాశనకరము, సంతాన సంపత్ప్రదము, భూరిధనదము. ఏ కారణమువలన నయినను ఎడబాసిన దంపతుల నేకముజేయు మంత్రము. ముక్తికి చేర్చెడి శకటము. చిన్మయము, పౌరాణికము, కావున నో శౌనకాది మహర్షులారా ! దీనిని మీరు లోకమునకు వినిపింపుడు.

53 అని యా మహర్షులకు చెప్పి వారిచే పూజితుడై మరల వారితో నిటుల సూతుడు పలికెను. అటుపిమ్మట కైలాసమందా పార్వతీ దేవి శ్రీరామకథను సంపూర్ణముగ విన వేడ పరమేశ్వరుడా శ్రీరాముని ఉత్తరకాండకథాభాగమును ఈ విధముగ తెలియజేయు చున్నాడు.

54-56 ఈ విధమున సప్తగంగలలో నొకటయిన శ్రీ కృష్ణవేణీ నద్యుత్తరతీరమున సాక్షాత్ శ్రీ కనకదుర్గాక్షేత్రమగు విజయవాటికా పట్టణాంతర్గత కృష్ణలంక యందు గల చిత్రకూటాశ్రమమున సాక్షాత్ శ్రీరామచంద్రుని సన్నిధిని నివసించు ములుకుట్ల నరసింహావధాని పాకయాజి ఖండకావ్యస్వరూపమున శ్రీ పార్వతీ పరమేశ్వర కల్యాణవైభవమును శ్రీరామానుగ్రహముచే వేర్పడిన కవిత్వమున గ్రహించి రచించెను. కరుణామృతసాగరు డగు

(8)

పేజీ	పంక్తి	తప్పు	ఒప్పు
8	4	న్వన తు	న్వనంతు
9	13	చెలిక త్తెలరు	చెలిక త్తెలమా
10	7	స్త్వ్రతి స్తత్రి	స్త్వతీశో ఽపి
„	8	తుష్ఠా	తుష్టా
16	2	వాసం	వాసః
„	13	నార్హాః	నార్హాం
18	11	మామకాః	మామకాః (మూ
25	7	వండురు.	వందురు.
27	5	ప్రళయకర	ప్రళయకర్త
33	11	మ పార్వతివి	మా పార్వతివి
36	11	ద్యౌ తత్రియ	ద్వౌ తత్రియా
„	11	ద్యతోష్ణ	యతోష్ణ
„	12	నియుజ్యయేత్	నియుజ్యతే